
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
20
మంగళవారం 22 ఆగస్టు 2017



20

● మట్టి గణపతే మహాగణపతి



పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కు బదులు మట్టి గణపతిని పూజించాలని కోరుతూ నల్లగొండ క్లాక్ టవర్‌లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తయారుచేసిన మట్టి గణపతులను ప్రదర్శించారు.

6

గాల్లో తేలినట్టుందే!




- ఎయిర్‌బస్ ప్రయాణం డైరెక్టర్ల కల
- అధ్యయనం పేరిట పర్యటనకు యోచన
- సహకార వ్యవస్థలేని చోటికి వెళ్లాలన్న నిర్ణయంపై విమర్శలు
- బోనస్ కోసం అడ్డుపడుతున్న ఉద్యోగులు
- అధికారుల నిర్ణయాలపై ఆర్బీఐ నజర్!
- ఇదీ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కహానీ...

7

(నల్లగొండ)

ఏ దేశానికి వెళ్తారో తెలియదు... అధికారులు ఎన్ని నిధులు కేటాయిస్తారో స్పష్టత లేదు... పాస్ పోర్టులైతే ఇచ్చారు... వీసాలకూ అధికారులే దరఖాస్తు చేస్తారు... వెళ్తున్న దేశాల్లో సహకార వ్యవస్థ ఉందా? లేదా తెలియదు... వారికి తెలిసిందల్లా ఎట్టి పరిస్థితుల్లో విమానం ఎక్కడం... ఇప్పటికే కొంతమంది విదేశీ ప్రయాణం కోసం ప్రత్యేకంగా లగేజ్ బ్యాగులు, కొత్త దుస్తులు కూడా కొనుగోలు చేసి సిద్ధమయ్యారు. అయితే విమానం ఎక్కే వారికలకు రూ.53లక్షల బోనస్ ఇస్తేనే అంటూ ఉద్యోగులు చిక్కులు పెడుతుండటంతో డైరెక్టర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఉన్నదే ఆరు నెలల పదవీ కాలం... వారి అధ్యయనం ఏంటో... అమలు చేసేదేంటో అర్థం కాని పరిస్థితి... కాగా, ప్రయాణంపై చర్చించేందుకు మరోమారు ఎంసీ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసింది.



మహిళలకు.. బతుకమ్మ చీరలు

- సద్దుల బతుకమ్మకు ముందే పంపిణీ
- కార్యాచరణ సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో 5లక్షల7వేల800 మంది లబ్ధిదారులు
- చౌకధరల దుకాణం ద్వారా అందజేత

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

బతుకమ్మ పండుగ సందర్భంగా పేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వాటిని సద్దుల బతుకమ్మకు ముందే రేషన్ దుకాణాల ద్వారా అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. 18 ఏళ్లు నిండిన యువతులు, మహిళకు రూ.1500 నుంచి రూ.2000 విలువ చేసే చీరలను గిఫ్ట్ ప్యాక్ రూపంలో అందించనున్నారు.

6

● ఉప రాష్ట్రపతికి గుట్ట అర్చకుల ఆశీర్వచనం



ఉప రాష్ట్రపతి హోదాలో సోమవారం హైదరాబాద్‌కు వచ్చిన ఎం.వెంకయ్యనాయుడికి ఆశీర్వచనం అందజేసిన యాదగిరిగుట్ట ఆలయ అర్చకులు



20

చెర్వుగట్టుకు పోటెత్తిన భక్తులు

ముగ్గురు విద్యుత్ ఏడీఈల బదిలీ

6

జోరుగా దొంగ నోట్ల దందా

8





వినాయకుడికీ.. తప్పని పన్నుపోటు

- ముడి సరుకులపై జీఎస్టీ ప్రభావం
- భారీగా పెరిగిన విగ్రహాల ధరలు
- మందగించిన అమ్మకాలు...
- ఆందోళనలో తయారీదారులు

20

డ్రిప్‌కు బ్రేకులు

- జీఎస్టీ దెబ్బతో నిలిచిన సూక్ష్మసేద్య పథకం
- 18శాతం పన్నుతో అయోమయం
- కంపెనీలతోపాటు రైతులపైనా భారం
- లెక్కలు తేలక డ్రిప్ సామగ్రి పంపిణీ నిలిపివేత

7

(నల్లగొండ)

సూక్ష్మసేద్యం అధికారులు, కంపెనీల నిర్లక్ష్యం... చివరకు జీఎస్టీ దెబ్బతో డ్రిప్ పథకానికి బ్రేక్ పడింది. ప్రభుత్వం మూడేళ్ల తరువాత డ్రిప్ పథకానికి జిల్లాకు రూ.22 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో జీఎస్టీ తెరపైకి రావడంతో కంపెనీలు డ్రిప్ సామగ్రి పంపిణీని నిలిపివేశాయి. దీంతో ఇప్పటి వరకు 210 హెక్టార్లు మాత్రమే సూక్ష్మసేద్యానికి నోచుకున్నాయి.

సమస్యలు పరిష్కరించరూ

గ్రీవెన్స్ డేలో బాధితుల మొర



వినతిపత్రాలు అందజేస్తున్న బాధితులు

నల్లగొండ టౌన్: ఆదపలో ఉన్నాం ఆదుకోండి అంటూ జిల్లా నలుమూలాల నుంచి అనేకమంది బాధితులు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి వారంవారం కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్ డేకు బాధితులు హాజరవుతున్నారు. వారిలో కొందరు వ్యక్తిగత సమస్యలపై హాజరువుతుండగా మరికొందరు సామాజికాంశాలపై తరలివస్తున్నారు. కాగా ఈ వారం కూడా అధిక సంఖ్యలో బాధితులు తరలివచ్చారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి బాధితుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వాటిలో కొన్నింటినీ అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటి సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు లేఖలు రాశారు.

పునరావాసం కల్పించండి



వ్యవసాయమే ఆధారంగా మా కుటుంబం జీవిస్తుంది. ఇటీవల మాగ్రామంలో ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారు. సర్వే నెంబర్ 152/అ లో గల 2-24 గుంటల తమ భూమి ముంపునకు గురవుతుంది. దీంతో తమ కుటుంబం భూమిని కోల్పోతున్నాం. దయచేసి పునరావాసం కల్పించి ముంపునకు గురైన భూమికి తగిన పరిహారం చెల్లించండి.

-బి.నర్సింహ, చింతలపాలెం, పెద్దవూర మండలం

బిల్లు ఇప్పించండి



ఈజీఎస్ నిధుల ద్వారా ఇటీవల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించాను. ఇందుకు సంబంధించిన బిల్లు మాత్రం డీపీవో కార్యాలయంలో పెండింగ్‌లో ఉంది. ఎన్నో అప్పులు చేసి బిల్డింగ్ నిర్మాణాన్ని పూర్తి చేశాను. అయినా ఇంతవరకూ కూడా అధికారులు బిల్లు చేయడం లేదు. అడిగిన ప్రతిసారి వాయిదా వేస్తూ కార్యాలయం చుట్టు తిప్పించుకుంటున్నారు. దయచేసి నిధులు ఇప్పించేలా చర్యలు తీసుకోండి

-బి.రవి, చిత్తలూరు, శాలిగౌరారం మండలం

ఇసుక రవాణాపై అన్నదాతల కన్నెర్ర

● ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతుల ధర్నా
● అనుమతుల నిలుపుదలకు హామీ ఇచ్చిన ఆర్డీవో

మిర్యాలగూడ: పాలేరువాగు నుంచి ఇసుకతవ్వకాలకు రెవెన్యూఅధికారులు ఇష్టారాజ్యంగా అనుమతులు జారీచేస్తున్నారు. దీనికి తోడు అనుమతులకు రెట్టింపు స్థాయిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఫలితంగా మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల పరిధిలో ఉన్న పాలేరువాగు ఆనవాళ్లను కోల్పోతోంది. వాగులో ఇసుక లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పాలేరువాగుకు వారగా ఉన్న వరిపొలాలు ఎండిపోతున్నాయి. దీంతో ఆగ్రహించిన రైతులు ఇసుకతవ్వకాలకు అనుమతులివ్వొద్దంటూ ఆర్డీవో కార్యాలయం



ధర్నా నిర్వహిస్తున్న రైతులు



వేములపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. గంటపాటు ఆందోళన చేసిన రైతులు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేములపల్లి మండలం రావులపెంట, సల్కునూరు గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పాలేరువాగులో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదని గతంలో చెప్పిన రెవెన్యూ అధికారులు గడిచిన రెండేళ్లుగా ఇసుక తవ్వకాలకు అనుమతులిస్తున్నారని అన్నారు. దీనికి తోడు అనుమతులకు రెట్టింపు స్థాయిలో అక్రమంగా పాలేరు వాగు ఇసుకను సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ పట్టణాలకు తరలించడం వలన వాగులో ఇసుకలేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాడ్గులపల్లి, వేములపల్లి తహసీల్దార్లకు ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని రైతులు ఆర్డీవో ఎదుట మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఆర్డీవో పాలేరువాగులో ఇకపై ఇసుక తవ్వకాలకు అనుమతులివ్వాలని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఆందోళనలో మహ్మద్ మొయినొద్దీన్, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రామనర్సు, సూర్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, పిల్లి లింగయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సైదులు ఉన్నారు.

ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వొద్దని వినతి

వేములపల్లి: మండలంలోని పాలేరు వాగునుంచి ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వద్దని సల్కునూర్ గ్రామానికి చెందిన రైతులు సీపీఎం నాయకులతో కలిసి తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇసుక దళారులు అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ పాలేరు వాగును ఎడారిగా మార్చడంతో భూగర్భ జలాలు అడుగంటి పంట చేలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, కత్తుల కొండయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తుపాకుల శ్రీను, తుపాకుల రాములు, రామనర్సయ్య, దయాకర్, సైదులు, సూర్యనారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ పురస్కారానికి

శివన్నగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఎంపిక



మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన కొప్పుముడి జనార్ధన్‌కు ఈ సంవత్సరం జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. జనార్ధన్ సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఈ పురస్కారం అందుకోనున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు ఎంపిక కాగా అందులో నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం చిట్టంపాడు గ్రామానికి చెందిన శివన్నగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాయుడైన జనార్ధన్ ఒకరు కావడం విశేషం. 1984లో ఉపాధ్యాయుడిగా చేరిన జనార్ధన్ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల్లో తన దైన శైలీలో విద్యా బోధనలు చేసి మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పు సాధించలన్న తపన ప్రతి ఉపాధ్యాయుడికీ అవసరమని పేర్కొన్నారు.

గేదె అడ్డురావడంతో రోడ్డు ప్రమాదానికి గురైన కారు

కేతేపల్లి: 65వ నెంబరు జాతీయ రహదారిపై గల డివైడర్ మీద మేత మేస్తున్న ఓ గేదె అకస్మాత్తుగా రోడ్డు పైకి రావడంతో వేగంగా వెళుతున్న కారు సోమవారం ప్రమాదానికి గురైంది. గుంటూరుకు చెందిన సంకురాతిరి బాలమనోజ్ ఒక్కడే కారులో హైదరాబాద్ నుంచి గుంటూరుకు వెళుతున్నాడు. కేతేపల్లికి రాగానే జాతీయ రహదారి మధ్యలో గల డివైడర్‌పై మేత మేస్తున్న ఓ గేదె రోడ్డుపైకి వచ్చింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్ మీదకు ఎక్కి డివైడర్ మధ్యలో గల హైమాస్ట్ లైట్ స్తంభాన్ని సైతం లాక్కుని విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్ళే రోడ్డు మీదకు దూసుకెళ్ళింది. కారులోని ఎయిర్ బెలూన్‌లు విచ్చకోవడంతో కారు నడుపుతున్న బాలమనోజ్ ఎలాంటి గాయాలు లేకుండా ప్రమాదం నుంచి బయట పడ్డాడు.

ఆగిఉన్న లారీని ఢీకొన్న బస్సు... ఒకరి మృతి

దామరచర్ల: ఆగిఉన్న ట్రాక్టర్లలోడు లారీని బస్సు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సోమవారం తెల్లవారుజామున మండలకేంద్రంలో జరిగింది. హైదరాబాద్ నుంచి ఒంగోలుకు సూపర్ లగ్జరీ బస్సు 25 మంది ప్రయాణికులతో బయలుదేరింది. ఈ క్రమంలో దామరచర్లలోని ఆంధ్రాబ్యాంకు వద్దకు చేరుకోగానే ట్రాక్టర్‌ల లోడుతో ఉన్న లారీని రహదారిపై నిలిపిన విషయాన్ని గమనించిన బస్సు డ్రైవర్ బస్సును ప్రమాదం నుంచి ప్రక్కకు తప్పించేందుకు ప్రయత్నించాడు. లారీపై ఉన్న ట్రాక్టర్ల రాడ్లు ముందుకు ఉండటంతో బస్సు వాటి అంచును తాకుతూ వెళ్లింది. ఈ ఘటనలో బస్సు ముందు సీట్లో కూర్చొని ప్రయాణిస్తున్న రంగారెడ్డి జిల్లా మహేష్‌నగర్‌కు చెందిన తాళ్లపల్లి బ్రహ్మేశ్వరప్రసాద్(52) తలకు తీవ్రగాయమై అక్కడిక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి ఉదయగిరి గోవర్ధన్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు.

వాగులో పడిపోయిన లారీ



చిత్రపరక వాగులో పడిపోయిన లారీ

వేములపల్లి: ప్రమాదవశాత్తు మట్టిలోడుతో వెళ్తున్న లారీ మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులోగల చిత్రపరక వాగులో పడిన సంఘటన సోమవారం తెల్లవారు జామున మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీఎస్ 05 యుఎ 5335 నెంబరు గల లారీ మట్టిలోడుతో శంకర్ పల్లి నుంచి మిర్యాలగూడకు బయలుదేరిందన్నారు. ఈ క్రమంలో చిత్రపరక వాగు సమీపంలో ప్రమాదవశాత్తు బిడ్జి రైలింగ్ గోడకు ఢీకొని వాగులోకి పడిపోయిందన్నారు. ఈ సంఘటనలో డ్రైవర్ ప్రాణాలతో బయట పడి పారిపోయినట్లు తెలిపారు. బ్రిడ్జి రక్షణ గోడ, రైలింగ్ దెబ్బతినడంతో రోడ్డు నిర్వాహణ సంస్థ నేషనల్ ఎక్స్‌ప్రెస్ హైవే అథారిటి అధికారుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

-ఎస్పీ ఎన్.ప్రకాష్‌రెడ్డి

నల్లగొండ క్రైం: పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్‌డేను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఎన్.ప్రకాష్‌రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితుల నుంచి నేరుగా వినతులను స్వీకరించి మాట్లాడారు. నల్లగొండ సబ్ డివిజన్ నుంచి 12, మిర్యాలగూడ సబ్ డివిజన్ నుంచి 7 దరఖాస్తులు వచ్చాయన్నారు. డయల్ యువర్ ఎస్పీ కార్యాలయానికి మూడు ఫోన్ కాల్స్ వచ్చినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

భూముల రికార్డులు సరిచేయాలి

● కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండటౌన్: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రెవెన్యూ రికార్డులు సక్రమంగా సరిచేయాలని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్‌లో భూ రికార్డుల సవరణపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మా ట్లాడారు. ప్రభుత్వం భూ రికార్డులను సరిచేయటాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, దానికనుగుణంగా భూ రికార్డులను సరి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎప్పటికప్పుడు భూ రికార్డుల అప్‌డేట్ కార్యక్రమం పూర్తిచేయాలని కోరారు. దీనిపై జేసీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారని, వాట్సప్ నంబర్ 81850 88811కు పూర్తి వివరాల కోసం కాల్ చేయవచ్చని తెలిపారు. జేసీ నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 4.50 లక్షల ఎకరాల భూములకు సంబంధించి భూ రికార్డులను అప్‌డేట్ చేయాల్సి ఉందన్నారు. ఈ విషయమై రికార్డులు క్షుణ్ణంగా పరిశీలన చేసి అప్‌డేట్ కార్యక్రమం పూర్తి చేయాలని తహసీల్దార్లకు సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకటాచారి, కిషన్‌రావు, లింగ్యానాయక్, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, ఎఫ్డీవో సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గ్రామంలో ఒకే గణపయ్య

● పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహం ప్రతిష్ఠ ● ప్రజలంతా ఐకమత్యంతో ఉండాలని నిర్ణయం

రామన్నపేట : గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించడానికి గ్రామంలో ఒకే ఒక గణేష్ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి మండలంలోని మునిపంపుల గ్రామస్తులంతా ఏకమై నిర్ణయించారు. నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా ప్రతియేటా వేల రూపాయలు ఖర్చుతో గ్రామ ంలోని పలు వీధుల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం సాంప్రదాయ పద్ధతిలో కులాలకు, పార్టీలకు అతీతంగా ఒకే ఒకచోట విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలంతా సమావేశమై నిర్ణయించారు. గ్రామంలో తరచూ పార్టీలతో పాటు వ్యక్తిగత తగాదాలతో ఘర్షణలు జరుగుతు ండేవని, ప్రజలంతా ఐక్యంగా ఉండడానికి గ్రామపెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలువురు తెలిపారు. గణేష్ విగ్రహాన్ని గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వర గణపతి అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికై కట్టుబడి ఉండాలనే నిర్ణయం తీసుకున్నామని ప్రజలు తెలిపారు. మండపాల వద్ద శాంతియుతంగా భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



మునిపంపుల గ్రామ ముఖచిత్రం

గ్రామం ఆదర్శవంతంగా ఉండాలని నిర్ణయించాం



గ్రామం ఆదర్శవంతంగా ఉండేలా ఒకే విగ్ర హం ఏర్పాటు చేసేలా గ్రామస్థులంతా ఏకమై ని ర్ణయించాం. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి.

- కె.వెంకటేశ్వరచారి, మునిపంపుల ఎంపీటీసీ

హైదర్‌ఖాన్‌గూడలో
దోమల నివారణ చర్యలు



దోమల నివారణ చర్యలు చేపడుతున్న సిబ్బంది

రామగిరి: పట్టణంలోని హైదర్‌ఖాన్‌గూడలో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో మలేరియా అధికారులు ఆ కాలనీలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ఈ కాలనీలో నలుగురికి పైగా డెంగ్యూ జ్వరం నిర్ధారణ కావటంతో స్థానిక కౌన్సిలర్ నూకల వెంకటనారాయణరెడ్డి మలేరియా అధికారులకు, మునిసిపల్ అధికారులకు విషయాన్ని తెలియజేసి తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో మలేరియా అధికారులు ఆ కాలనీలోని మురుగు కాలువల్లో క్రిమి సంహారక మందులు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా మలేరియా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ అయినందున వైరల్ ఫీవర్ వ్యాప్తి చెందే అవకాశముందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ దోమ కాట్ల నుంచి రక్షించుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫకీర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌ఐ సస్పెన్షన్

పీఏ పల్లి: కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సోమవారం పీఏ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.నవీన్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. రైతుల దగ్గర విద్యార్థుల దగ్గర ఆర్‌ఐ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ ఆదేశం ప్రకారం ఆయనను సస్పెండ్ చేసినట్లు తహసీల్దార్ కె.నాగరాజు తెలిపారు.

కారు ఢీకొని బాలుడి మృతి

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి): కారు ఢీ కొని బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చెర్వుగట్టులో సోమవారం చోటు చేసుకుంది. హాలియాకు చెందిన జానపాటి కుమార్, తిరుమల దంపతులు కుటుంబంలో మానసిక ప్రశాంతత కోసం కొన్ని రోజులుగా చెర్వుగట్టులో నివసిస్తున్నారు. పార్వతమ్మ గుడి వద్ద తల్లితో కలిసి కొడుకు జానపాటి అఖిలేష్(5) నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో సూర్యాపేటకు చెందిన కారు డ్రైవర్ గమనించకుండా అఖిలేష్‌ను ఢీకొట్టాడు. దీంతో తలకు బలమైన గాయాలై అఖిలేష్ అక్కడికక్కడే మృతిచెందాడు.

SBI

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ (సికింద్రాబాద్)
5వ అంతస్తు, పెనుగల్లాక్, HMWSSB కాంపౌండ్, D.No.6-2-915, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(1) క్రింద

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ, సికింద్రాబాద్ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత **M/s. విశ్వనాథ్ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్** (M/s. VISWANATH SPINNERZ INDIA LTD), ప్రాతినిధ్యం వహించుచున్న డైరెక్టర్ శ్రీ కె.శ్రీధర్ రెడ్డి, ఇం.నం.1-98/6/79, ప్లాట్ నం.5, జాబ్లీఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081 ఫ్యాక్టరీ: పెద్దఊర గ్రామం, పెద్దఊర గ్రామ పంచాయతీ & మండలం, నల్గొండ జిల్లా మరియు హామీదారులు. **1) శ్రీ కె. శ్రీధర్ రెడ్డి తండ్రి శ్రీ కె.రామ్‌రెడ్డి,** ఇం.నం.8-229/D/1/26, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 మరియు ఇం.నం.1-98/6/79, ప్లాట్ నం.5, జాబ్లీఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081. **2) శ్రీమతి కె. నివేదిత భర్త శ్రీ కె.శ్రీధర్ రెడ్డి,** ఇం.నం.8-229-D/1/26, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 మరియు ఇం.నం.1-98/6/79, ప్లాట్ నం.5, జాబ్లీఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081. **3) శ్రీమతి వై. నిర్మలాదేవి భర్త శ్రీ వైహింద్ రెడ్డి,** ఇం.నం.8-3-229/D/1/126, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033. **4) శ్రీ వై. జగల్ రెడ్డి తండ్రి శ్రీ వై. వై హింద్ రెడ్డి,** ఇం.నం.8-3-229/D/1/126, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 మరియు ఇం.నం.18-1-901, హనుమాన్‌పేట, అశోక్‌నగర్, భాగం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా వారిని ఇందులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని కోరుతూ క్రమ సంఖ్య 1 వద్ద పేరా 2లో తెలిపిన విధంగా డిమాండ్ నోటీసు జారీచేశారు.

దిగువ తెలిపిన విధంగా క్రమసంఖ్య 2 వద్ద తెలిపిన మొత్తాలను తిరిగి చెల్లించమని వారిని కోరుతూ సదరు వ్యక్తులను పైన చెప్పిన ప్రొవిజన్ల క్రింద అధీకృత అధికారి, ఓవర్సీస్ శాఖ, పూర్వంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్,** సోమాజిగూడ, హైదరాబాద్. ప్రస్తుతం **SBI** కూడా **25.10.2016** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసింది.

క్ర. సం.	బ్యాంక్ పేరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం (రూ)	గడువు తేదీ నుండి భవిష్యత్ వడ్డీ రేటు
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	23.01.2017	20.01.2017 నాటికి 57,80,89,989/-	21.01.2017 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున+వ్యయాలు & ఖర్చులు
2	పూర్వంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్	25.10.2016	25.10.2016 నాటికి 32,90,76,074/-	26.10.2016 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున+వ్యయాలు & ఖర్చులు

దామాషా ప్రాతిపదికపై ఉమ్మడిగా సెక్యూరిటీలు మరియు సభ్యులుగా రెండు బ్యాంకులతో కన్సార్టియం ఏర్పాటు క్రింద పై రుణగ్రహీతలకు రుణ సదుపాయాలు మంజూరు చేయబడినవి. పూర్వపు SBH యొక్క వ్యాపారం, ఆస్తులు, బకాయిలు SBIచే 01.04.2017 నుండి స్వాధీనం చేసుకోబడినవి మరియు పర్యవసానంగా సదరు స్వాధీనానికి రుణగ్రహీత ఫైల్స్, ఖాతాలు మరియు కేంద్రీకరణకు **ఖైరతాబాద్ వద్ద SAMB, సికింద్రాబాద్‌కు** బదిలీ చేయబడినవని గమనించగలరు. రెండు నోటీసులకు సంబంధించి వర్తి చేపట్టుటకు క్రింది సంతకందారుచే ఈ ప్రకటన జారీచేయబడింది.

పై నోటీసులో తెలిపిన మొత్తాలు తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/హామీదారులు విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూలు 8(1)తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ ఇందులో వివరించిన స్థిరాస్తులను దిగువ సంతకందారు **18 ఆగస్టు 2017**న స్వాధీనం చేసుకొన్నారని రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తులతో ఎట్టిలావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకం హెచ్చరించబడుచున్నారు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏవ్యవహారాలైనా పైన ఇందులో తెలిపిన మొత్తాలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్** చార్జికి లోబడి ఉంటాయి.

బహిరంగంగా లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి కొటేషన్ల, టెండర్ల కోరడం ద్వారా బహిరంగ వేలంలో సెక్యూర్డ్ ఆస్తి(ల) విక్రయానికి నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే బ్యాంకుచే భరించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలన్నింటితోపాటు పూర్తిగా బకాయి మొత్తాలు మీరు చెల్లించవలెనని SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రొవిజన్లను గమనించవల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను కోరడమైనది. ప్రైవేట్ ట్రీటీ ద్వారా లేదా ప్రజల నుండి కొటేషన్ల, టెండరు కోరడం ద్వారా బహిరంగ వేలంలో సెక్యూర్డ్ ఆస్తుల విక్రయానికి ప్రకటన ప్రచురణ తేదీకి ముందు బ్యాంక్‌చే భరించిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు పూర్తి బకాయి మొత్తాలు మీరు చెల్లించనిచో, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీరు హక్కును కలిగి ఉండరు.

తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ

1) నమోదిత విక్రయ డీడ్ నం.1443/2010 తేది: 22.06.2010 ప్రకారం **M/s విశ్వనాథ్ స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్** పేరున గల SRO నిడమనూరు, నల్గొండ జిల్లా, పెద్ద ఊర గ్రామం, GP & మండలం వద్ద గల ఫ్లాంట్ మరియు మెషినరీతోపాటు సర్వే నం.లు 601/4, 601/5, 601/6లో ఒక్కొక్కటి ఎ.2-39 సెంట్లు మరియు సర్వే నం.614/1లో ఎ.0-03 సెంట్లు మొత్తం ఎ.9-00 సెంట్ల విస్తీర్ణ భూమిపై నిర్మించబడిన భవనాలు మరియు భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** నర్రి మల్లయ్య & కర్నాటి పద్మారెడ్డి భూమి, **దక్షిణం:** కాటేపల్లి లక్ష్మి & ఇతరుల భూమి, **తూర్పు:** నర్రి మల్లయ్య భూమి, **పడమర:** మిట్టపల్లి జానయ్య భూమి. **స్వాధీనతా తేది: 18.08.2017.**

2) **శ్రీమతి కె.నివేదిత భర్త శ్రీ కె.శ్రీధర్ రెడ్డి** పేరున గల నమోదిత విక్రయ డీడ్ నం.1444/2010 & 1442/2010 తేది: 22.06.2010 ప్రకారం నల్గొండ జిల్లా, పెద్ద ఊర గ్రామం & మండలంలో గల భూమి బిట్లు అన్ని (a) సర్వే నం.614/1లో ఎ.1-39 గుంటలు, సర్వే నం.614/2లో ఎ.2-02 గుంటలు, సర్వే నం.614/3లో ఎ.2-01 గుంటలు మొత్తం ఎ.6-02 గుంటలు (b) సర్వే నం.591లో 0-19 గుంటలు, సర్వే నం.592/1లో 1-25½ గుంటల మొత్తంలో ఎ.1-06½ గుంటల మొత్తం విస్తీర్ణం ఎ.7-27½ గుంటలు. **ఆస్తి సరిహద్దులు (a): ఉత్తరం:** నర్రి మల్లయ్య & కర్నాటి పద్మారెడ్డి భూమి, **దక్షిణం:** కాటేపల్లి లక్ష్మి & ఇతరుల భూమి, **తూర్పు:** నర్రి మల్లయ్య భూమి, **పడమర:** మిట్టపల్లి జానయ్య భూమి. **ఆస్తి సరిహద్దులు (b): ఉత్తరం:** నర్రి చిన్న బద్దులు భూమి, **దక్షిణం:** కాలువ, **తూర్పు:** కాటేపల్లి కొండమ్మ భూమి, **పడమర:** నర్రి బద్దమ్మ భూమి (ఈ ఆస్తి M/s విశ్వనాథ్ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్‌కు లీజుకు ఇవ్వబడింది మరియు ఈ భూమిపై ఫ్యాక్టరీ నిర్మించబడింది మరియు కంపెనీ స్వంత భూమి ఎ.9-00 గుంటలు. **ఆస్తి స్వాధీనతా తేది: 18.08.2017.**

3) నమోదిత గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నం.9856/2015 తేది: 30.11.2015 **శ్రీమతి కె.నివేదిత భర్త శ్రీ కె.శ్రీధర్ రెడ్డి** పేరున గల నల్గొండ జిల్లా, పెద్ద ఊర మండలం, పులిచర్ల గ్రామంలో గల (a) సర్వే నం.26/E, 38, 5/E/1 మరియు 39/AA విస్తీర్ణం ఎ.21-02 గుంటలు (b) సర్వే నం.580 విస్తీర్ణం ఎ.0-04 గుంటలు (c) సర్వే నం.26/AA విస్తీర్ణం ఎ.8-02 గుంటలు (మొత్తం విస్తీర్ణం ఎ.29-08 గుంటలు). (ఎ.29.08. గుంటలకు) ఈ భూమి వ్యవసాయేతర ఉపయోగానికి మార్చబడింది. **ఆస్తి సరిహద్దులు (a): (ఎ.21-02 గుంటలు): ఉత్తరం:** కృష్ణయ్య భూమి, **దక్షిణం:** దొంక, **తూర్పు:** శ్రీ కె.భాస్కర్‌రెడ్డి భూమి మరియు దొంక, **పడమర:** కాంతయ్య & కె.చిన్న వెంకట రెడ్డి భూమి. **ఆస్తి సరిహద్దులు (b): (ఎ.0-04 గుంటలు: ఉత్తరం:** కృష్ణయ్య భూమి, **దక్షిణం:** దాశ్యగ్రహీత భూమి, **తూర్పు:** కె.భాస్కర్‌రెడ్డి భూమి, **పడమర:** కాంతయ్య భూమి. **ఆస్తి సరిహద్దులు: (c) (ఎ.8-02 గుంటలు): ఉత్తరం:** శ్రీ కె.విక్రమ్‌రెడ్డి & అంజిరెడ్డి భూమి, దక్షిణం: కె.విక్రమ్‌రెడ్డి భూమి, తూర్పు: శ్రీ కె.భాస్కర్‌రెడ్డి భూమి & దొంక, పడమర: SLBC కెనాల్ **ఆస్తి స్వాధీనతా తేది: 18.08.2017.**

తేది: 18.08.2017
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి. అజయ్ కుమార్
ఇ-మెయిల్ ID : ajay.t.kumar.@sbi.co.in
మొబైల్ నం.: 9701368904, ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్): 040-23147107
చిరునామా: ఇ.నం. 3-4-1013/ఎ, 1వ అంతస్తు, కమ్యూనిటీ అమెనిటీ సెంటర్, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్-500027,
E-mail ID: sbi.18359@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిర & చరాస్తుల అమ్మకం. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక" పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తేదీలలో చార్జ్ చేయబడిన ఆస్తి ఇ-వేలం(SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

రుణగ్రహీత (ల) పేరు: **M/s. శ్రీ వెంకటేశ్వర గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్** (గతంలో **M/s. ధాత్రి (Dathrie) గ్రానైట్స్ లిమిటెడ్**), ఇ.నం. 3-18/211/ఎ2, యశోదా నిలయం, ప్రగతి నగర్, రామంతపూర్, హైదరాబాద్ – 500013.

హామీదారుల పేర్లు: **(1) శ్రీ ఆర్.మహేందర్ రావు తండ్రి శ్రీ ఆర్. వెంకట్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(2) శ్రీ ఆర్.మనోహర్ రావు తండ్రి శ్రీ ఆర్.వెంకట్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(3) శ్రీ జి. నవీన్ కుమార్ తండ్రి శ్రీ జి. సుధాకర్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507003. **(4) శ్రీమతి జి. సువర్ణ భర్త శ్రీ జి. సుధాకర్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(5) శ్రీమతి గోరుకంటి కవిత,** ఇ.నం. 5-60, గొల్లగూడెం రోడ్డు, మధురానగర్ కాలనీ, రోడ్డు నం.10, ఖమ్మం – 507 003. **(6) శ్రీమతి పి. జ్యోతి భర్త శ్రీ పి. పవన్ కుమార్,** డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామా నగర్, సికింద్రాబాద్ - తెలంగాణ - 500011. **(7) శ్రీమతి ఆర్. జయశ్రీ భర్త శ్రీ ఆర్.మనోహర్ రావు,** డి.నం. 4-2-151/2ఎ, శ్రీనివాస నగర్, ఖమ్మం, తెలంగాణ - 507003. **(8) శ్రీ పి. పవన్ కుమార్ తండ్రి శ్రీ సత్యనారాయణ,** డి.నం. డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామా నగర్, సికింద్రాబాద్ - తెలంగాణ - 500011. **(9) కుమారి పి. జాహ్నవి తండ్రి శ్రీ పి.పవన్ కుమార్,** డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామా నగర్, సికింద్రాబాద్ – తెలంగాణ – 500011. **(10) శ్రీ ఎం. వెంకటేశ్ గౌడ్ తండ్రి శ్రీ ఎం.సి. అగం గౌడ్,** డి.నం. 1-8-153, మెయిన్ రోడ్డు, నారాయణఖేడ్, మెదక్ జిల్లా, తెలంగాణ - 502286. **(11) శ్రీమతి ఆర్. సుమన భర్త శ్రీ ఆర్. రమేష్ బాబు,** డి.నం. 2-3-53, గాంధీగంజ్, ఖమ్మం, తెలంగాణ - 507101, **(12) శ్రీ జి. సుధాకరరావు తండ్రి స్వర్గీయ జి. రాజేశ్వర్ రావు,** డి.నం. 4-2-151/2ఎ, శ్రీనివాస నగర్, వార్డు నం. 24, ఖమ్మం, తెలంగాణ – 507101. **(13) శ్రీమతి ఆర్. ఉషా రాణి భర్త ఆర్. మహేందర్ రావు,** డి.నం. 4-2-151/2ఎ, శ్రీనివాస నగర్, వార్డు నం. 24, ఖమ్మం, తెలంగాణ – 507101. **(14) శ్రీ జి.రంగారావు తండ్రి జి. నారాయణ రావు,** డి.నం. 3-277/2, శ్రీనగర్ కాలనీ, కోదాడ, నల్గొండ, తెలంగాణ – 522660. **(15) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగా రావు,** డి.నం. 3-277/2, శ్రీనగర్ కాలనీ, కోదాడ, నల్గొండ, తెలంగాణ – 522660. **(16) శ్రీ కందుల వెంకటరామయ్య తండ్రి శ్రీ జి. నర్సయ్య,** డి.నం. 6-14, వెంకటాపురం, ముదిగొండ, ఖమ్మం – 507168, **(17) శ్రీ అరుట్ల శ్రీనివాసా చార్యులు తండ్రి శ్రీ ఎ.శేషా చార్యులు,** డి.నం. 3-2-47, ఇందిరా నగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507101, **(18) శ్రీ అరుట్ల శ్రీరామ్ తండ్రి శ్రీ ఎ. శ్రీనివాసా చార్యులు,** డి.నం. 3-2-47, ఇందిరా నగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507101. **(19) శ్రీ జె. సంపత్ రావు తండ్రి శ్రీ జె. బుచ్చి గోపాల రావు,** డి.నం. 10-4/3, పిపిఎస్ కాలనీ, సుల్తాబజార్, హైదరాబాద్.

ఆస్తులను విక్రయించి రాబట్టుకొనవల్సిన బకాయి మొత్తాలు: **30.06.2017 నాటికి రూ. 29,53,80,849/-** (రూపాయలు ఇరవై తొమ్మిది కోట్ల యాభై మూడు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది మాత్రమే) **+ 01.07.2017 నుండి వర్తింపుతో** దాని పై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు వగైరా. **NPA తేది: 28.10.2015** **డిమాండ్ ప్రకటన తేది: 30.10.2015**

స్థిరాస్తుల షెడ్యూలు

1) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగారావుకు చెందిన **దాక్యుమెంట్ నం. 9025/2007 తేది: 11.12.2007** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ, గుడిబండ రోడ్డు, బ్లాక్ నం. 4 వద్ద గల టీపిటి నం. జి.పి.కె/బి/63/07, కోదాడ గ్రామ పంచాయతీ, సర్వే నం. 744లో 450.0 చ.గజాల మొత్తం విస్తీర్ణంగల అనగా ప్లాట్ నం. 1లో **358.0 చ.గజాలు** మరియు ప్లాట్ నం. 2లో 92.0 చ.గజాల విస్తీర్ణపు నివాస ఇంటి స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** జి. తిరుపతయ్య స్థలం, **పశ్చిమం:** 24 అ॥ల గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** ఎస్. సుబ్బయ్య స్థలం, **దక్షిణం:** ప్లాట్ నం. 2

రిజర్వు ధర: రూ. 21,00,000/-	బయానా: రూ. 2,10,000/-	సమయం: మ॥ 12.30 గం. నుండి మ. 1.30 గం. వరకు

2) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగా రావుకు చెందిన **దాక్యుమెంట్ నం. 4499/2008 తేది: 07.05.2008** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ, గుడిబండ రోడ్డు, బ్లాక్ నం. 4 వద్ద గల టీపిటి నం. జి.పి.కె/బి/63/07, కోదాడ గ్రామ పంచాయతీ, సర్వే నం. 744లో 471.0 చ.గజాల మొత్తం విస్తీర్ణంగల అనగా ప్లాట్ నం. 2లో **218.0 చ.గజాలు** మరియు ప్లాట్ నం. 3లో 253.0 చ.గజాల విస్తీర్ణపు నివాస ఇంటి స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** జి. తిరుపతయ్య స్థలం, **పశ్చిమం:** 24 అ॥ల గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం. 2 **దక్షిణం:** ప్లాట్ నం. 1ఎ.

రిజర్వు ధర: రూ. 22,00,000/-	బయానా: రూ. 2,20,000/-	సమయం: మ॥ 1.00 గం. నుండి మ. 2.00 గం. వరకు

3) (ఎ) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగారావుకు చెందిన **దాక్యుమెంట్ నం. 5377/2009 తేది: 09.11.2009** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ మం॥ తమ్మరబండపాలెం గ్రామం, సనా ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన గల సర్వే నం. 350/ఎ1 & 351/ఎ1లో **132 చ.గజాల** విస్తీర్ణంగల నివాస ఇంటి స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** నజీర్ సాహెబ్ స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నం. 8, **దక్షిణం:** కొండపల్లి వద్ద ప్లాట్ నం.9.
(బి) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగారావుకు చెందిన **దాక్యుమెంట్ నం. 1932/2008 తేది: 29.02.2008** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ మం॥ తమ్మరబండపాలెం గ్రామం, సనా ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన గల సర్వే నం. 350/ఎ1 & 351/ఎ1లో **293.30 చ.గజాల** విస్తీర్ణంగల నివాస ఇంటి స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** నజీర్ సాహెబ్ స్థలం, **ఉత్తరం:** నజీర్ సాహెబ్ ప్లాట్ నం. 7, **దక్షిణం:** విక్రయదారుల ప్లాట్ నం.9.

రిజర్వు ధర: రూ. 27,00,000/-	బయానా: రూ. 2,70,000/-	సమయం: మ॥ 1.30 గం.ల నుండి మ॥ 2.30 గం.ల వరకు

ఇ-వేలం తేది: 07.09.2017	ఆస్తుల తనిఖీ: ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పని రోజున

KYC దాక్యుమెంట్లతో పాటు బయానాతో బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేది: **05.09.2017న సా॥ 5.00 గం.ల వరకు**

బిడ్ గుణాంకం	క్ర.సం.1 నుండి 3 - రూ.25,000/- అమ్మకం పూర్తగునంత వరకు ప్రతి దానికి ఐదు నిమిషాల ఆటో టైమ్ విస్తరణతో
బయానా చెల్లింపు	SBI, SAM బ్రాంచ్ II, కాచిగూడ, హైదరాబాద్, బ్రాంచ్ కోడ్ 18359, IFSC కోడ్- SBIN0018359తో A/c నం. 35754829917 ఖాతాకు "SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ బ్రాంచ్" పేరున EFT/NEFT/RTGS బదిలీ ద్వారా డిపాజిట్.

ఇ-వేలం నియమ, నిబంధనలు దిగువ విధంగా ఉన్నాయి

1) ఇ-వేలము "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు " ఏది ఉంటే అదే ప్రాతిపదికపై" "ఆన్‌లైన్‌లో" నిర్వహించబడును. వెబ్ పోర్టల్ **www.bankeauctions.com** వద్ద బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడరు **M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా వేలము నిర్వహించబడును. ఇ-వేలము బిడ్ ఫారము, డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకపు సాధారణ నియమ, నిబంధనలు కలిగియున్న ఇ-వేలము టెండరు దాక్యుమెంట్ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.bankeauctions.com & www.sbi.co.in** వెబ్‌సైట్‌లో లభిస్తుంది.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తులపై ఎట్టి బాక్యు రుణ భారములూ లేవు అయినప్పటికీ తమ బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తికి సంబంధించి క్లెయిములు/హక్కులు/బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తులకు సంబంధించి బాక్యు రుణభారాలు, ఆస్తుల టైటిల్ గురించి ఆసక్తి గల బిడ్డర్లు స్వయంగా తమ స్వంత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన బ్యాంకు ప్రాతినిధ్యమునకు అంగీకరించినదిగా మరియు ఎట్టి వాగ్దానము చేసినట్లుగా అంగీకరించినట్లుగా భావించబడరాదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో రానున్న అన్ని బాక్యు రుణ భారములతో ఆస్తి విక్రయించబడును. ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏ విధంగానూ బాధ్యులు కాజాలరు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దిష్ట షరతులు/నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది.
4) **ఆస్తులు రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. అత్యధిక బిడ్డరు అమ్మకం రోజున వెంటనే బయానాతోసహా అమ్మకం ధరలో 25% చెల్లించాలి మరియు అమ్మకం యొక్క 15వ రోజున లేదా ఆలోగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఒప్పందం వ్రాసుకొన్న మరియు మొత్తంగా పొడిగించినట్టి కాలంలోగా మిగిలిన అమ్మకం ధరను చెల్లించాలి. కృతార్థుడైన బిడ్డరు మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనచో అప్పటికే చెల్లించిన పూర్తి మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి వేలంకు ఉంచబడును. విఫలుడైన బిడ్డరు ఆస్తి/మొత్తానికి సంబంధించి ఎలాంటి క్లెయిం/హక్కు కలిగి ఉండరు.**
5) **కృతార్థుడైన బిడ్డరు యొక్క బయానా (EMD) అమ్మకపు ప్రతిఫలం భాగం నిమిత్తం నిలిపివుంచబడుతుంది మరియు కృతార్థులుకాని బిడ్డర్ల యొక్క బయానా వాపసు చేయబడుతుంది. బయానా ఎట్టి వడ్డీ కలిగి ఉండదు.**
6) ఇ-వేలం తేదీకి ముందుగా కాగోరు అర్హతగల బిడ్డర్లు **M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. అధీకృత అధికారి/బ్యాంకు లేదా **M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ఏదేని ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్య/విద్యుత్ అంతరాయం/ఏదేని ఇతర సాంకేతిక కారణాలు/వైఫల్యాలకు మొదలగువాటికి బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించేందుకు ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనేందుకు తగినంత పవర్ బ్యాకప్ మొదలగువాటితో వారు సాంకేతికంగా సదుపాయాలు సమకూర్చుకున్నట్లు రూఢీ చేసుకోవలసిందిగా కోరబడుచున్నారు.
7) **కొనుగోలుదారు వర్తించే స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంపు డ్యూటీ/బదిలీ చార్జీలు, రుసుము మొ॥నవి మరియు ఎవరికైనా బకాయిపున్న చట్టబద్ధ/చట్టబద్ధరహిత బకాయిలు, పన్నులు, రేట్లు, మదింపు చార్జీలు, రుసుములు మొదలగునవి అన్నీ కూడా భరించాలి.**
8) అధీకృత అధికారి/బ్యాంకు అత్యధిక ఆఫరు అంగీకరించుటకు బద్ధులు కారు మరియు ఏదేని లేదా అన్ని ఆఫర్(ల)ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా ఇ-వేలం నిలిపివుంచేందుకు/వాయిదావేసేందుకు/ రద్దుచేయుటకు లేదా అవసరమైనచో ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకపు నియమ నిబంధనలలో దేనినైనా మార్పు చేయుటకు మరియు ఎట్టి కారణం తెలుపకుండా ఏ దశలోనైనా వేలం ప్రొసీడింగ్స్ నుండి ఏదేని ఆస్తి లేదా దానిలోని భాగం ఉపసంహరించుటకు సంపూర్ణ హక్కు కలిగివున్నారు.
9) అమ్మకం సర్టిఫికేట్ కొనుగోలుదారు(లు)/దరఖాస్తుదారు(ల) పేరున మాత్రమే జారీచేయబడుతుంది మరియు ఏ ఇతర పేర్లపై జారీచేయబడదు.
10) ఈ విక్రయం ఆదాయం పన్ను చట్టంలోని సెక్షన్ 194-IA ప్రొవిజన్ల క్రింద ఉంటుంది.
11) ఏదేని స్పష్టీకరణ లేదా తదుపరి వివరాల కొరకు, అమ్మకం ఇతర వివరాలకు సంబంధించి కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, 1వ అంతస్తు, కమ్యూనిటీ అమెనిటీ సెంటర్, TSRTC బస్టాండ్, కాచిగూడ, హైదరాబాద్-500027, T.S, ఫోన్ నం.040-23147107ని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రికవర్యాన్స్ ఏజెంట్, M/s. తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ, హైదరాబాద్. టెలిఫోన్ నం.040-24062345, సెల్ నం.99512 43449, 93475 44200 కూడా సంప్రదించవచ్చును. & బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బిల్డింగ్ నం. 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్ -2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గావ్, హర్యానా-122015. వేలం విధానంపై ఏదేని సమాచారం కొరకు హెల్ప్‌లైన్ నం. +91-120-4302020/21/22/23/24, +91-9700333933, ఇమెయిల్ ID:support@bankeauctions.com మరియు bikkina.gandhi@c1india.com ను సంప్రదించగలరు.

గమనిక : ఇ-వేలము తేదీకి ముందుగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన తెలుపబడిన తేదీన ఆస్తుల ఇ-వేలపు అమ్మకము నిర్వహించబడునని సదరు రుణము యొక్క రుణగ్రహీత/హామీదారులకు కూడా ఇది ప్రకటన.

తేది: 19.08.2017, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SAMB-II, హైదరాబాద్

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

మర్రిగూడ : వినాయక నవరాత్రి ఉత్సవాలను మండప నిర్వాహకులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ కొండల్ రెడ్డి సూచించారు. సోమవారం వినాయక ఉత్సవాల మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు అనుమతి పొందాలని పోలీసుల నుంచి అనుమతి పొందాలన్నారు. అపరిచిత వ్యక్తులు మండలపాల వద్దకు వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, అదేవిధంగా వినాయక మండపాల వద్ద రాత్రివేళలో కమిటీ సభ్యులు ఉండాలని సూచించారు. మండల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సమావేశంలో సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు

- కంకరతేలిన గట్టుప్పల్-వాయిళ్ళపల్లి రోడ్డు
- రోడ్డు కిరువైపుల పెరిగిన కంప చెట్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనాదారులు

చండూరు : గ్రామీణ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గట్టుప్పల నుంచి లచ్చమ్మగూడెం మీదుగా వాయిళ్ళపల్లికి వెళ్ళేందుకు సుమారు ఎనిమిది కిలోమీటర్లకు పైగా రోడ్డు ఉంది. ఈ రోడ్డు నుంచి వాయిళ్ళపల్లి కేవలం మూడున్నర కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇక్కడి నుంచి వెలితే ఐదు కిలోమీటర్ల దూరం తగ్గుతుందనే ఉద్దేశంతో చాలామంది వాయిళ్ళపల్లికి వెళ్ళేందుకు ఈ దారినే వెళుతుంటారు. కాని ఈ రోడ్డు ప్రయాణానికి ఏమాత్రం అనుకూలంగా ఉండదు. రోడ్డు మొత్తం కంకర తేలి అధ్వాన్నంగా తయారయ్యింది. దీనికి తోడుగా రోడ్డు కిరువైపుల కంపచెట్లు దట్టంగా పెరిగాయి. దాంతో ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. వాహనదారులే కాకుండా పాదాచారులు కూడా ఈ రోడ్డు వెంట ప్రయాణించేందుకు జంకుతున్నారు. రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాళ్లపై పడి పలువురు గాయాలపాలైయ్యారు. రోడ్డు కిరువైపున పెరిగిన కంప చెట్లు ప్రయాణీకులకు ఇబ్బందులను కలిగిస్తున్నాయి. దగ్గరకు వచ్చే వరకు ఏమీ కనిపించక పోవడంతో ఎదుదురుగా వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు కిరువైపుల పెరిగిన కంపచెట్లను కొట్టించాలని, రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని పలువురు గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.



కంకర తేలిన వాయిళ్ళపల్లి రోడ్డు

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ఈ రోడ్డుపై నిత్యం వందలాది మంది వివిధ వాహనాలపై రాకపోకలు సాగిస్తారు. ఇక్కడి నుంచి వెలితే ఐదు కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుండడంతో ఈదారినే ఎన్నుకుంటారు. రోడ్డు మొత్తం కంకరతేలి, ఇరువైపుల కంప చెట్లు పెరిగి అధ్వన్నంగా తయారయ్యింది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

బీపీఎల్ గౌడ్, గట్టుప్పల్



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

వైభవంగా బోనాల ఉత్సవాలు

మునుగోడు రూరల్ : మండలంలోని పలివెల, కొరటికల్ గ్రామాల్లో కుర్మ కులస్తులు బీరప్ప కామారతి బోనాలోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డోలు వాయిద్యాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో పలివెల సర్పంచ్ చెరుపల్లి భారతమ్మ, కుర్మ యువజనసంఘం నాయకులు గుత్తి శేఖర్, చెరుపల్లి వెంకన్న, డోలు దెబ్బ సంఘం నాయకులు మాల్గ యాదయ్య, నర్సింహా, గాలయ్య, లింగస్వామి, శ్రీకాంత్, నాగరాజు, వెంకన్న, గాలయ్య, మందుల బీరప్ప, బీసీ సంఘం నాయకులు పాలకుర్తి కిరణ్ గౌడ్, ఆనగంటి కృష్ణ పాల్గొన్నారు.



రాంమూర్తికి నియామక పత్రాన్ని అందజేస్తున్న లక్ష్మణ్

బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్‌గా రాంమూర్తి

చండూరు : బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన మంచుకొండ రాంమూర్తిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కె.లక్ష్మణ్ నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతు తన నియామకానికి కృషి చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి, ఉపాధ్యక్షులు యాస అమరేందర్‌రెడ్డి, కోమటి వీరేశంలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కాగా రాంమూర్తి నియామకంపై పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రావిరాల శ్రీనివాసులు, అన్నెపర్తి యాదగిరిలు, కోఆప్షన్ సభ్యుడు షేక్ రషీద్, చిలుకూరి అశోక్, సోమ నర్సింహ, మేకల సుదర్శన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, సముద్రాల వెంకన్న, నకిరేకంటి లింగస్వామి గౌడ్, సామ రఘుమారెడ్డి, రాపోలు జగదీశ్వర్, తడకమళ్ళ శ్రీధర్, చెరుకు లింగయ్య, రావిరాల ఓంకారం, కర్నాటి శ్రీను, శ్రీను, దామోదర్, వెంకన్నలు హర్షం వ్యక్తంచేశారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

నాంపల్లి: రైతులు పత్తి గింజలను విత్తిన నాటి నుంచి ప్రతిదశలో అప్రమత్తంగా ఉండి చీడపీడలను గమనిస్తూ నివారణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డి.మల్లేష్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంటను పరిశీలించారు. ఎండు తెగులు, గులాబిరంగు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పత్తిపంటను గులాబీరంగు పురుగు ఆశించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పురుగుమందులను ఉదయం, సాయంత్రం వేళల్లో పిచికారీ చేయడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న ఏవో మల్లేష్

అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మునుగోడు రూరల్: మండలంలోని పలివెల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మాంసం అమ్ముతున్నారని మాజీ ఎంపీపీ మాదగోని సైదులు, సామాజిక కార్యకర్త గోసుకొండ పృధ్వీరాజులు సోమవారం గ్రామకార్యదర్శి పుష్పలతకు వినతిపత్రం సమర్పించారు. రశీదు లేకుండా విక్రయించడంతో పాటు తూనికలు, కొలతలు సరైన రీతిలో లేకపోవడంతో ప్రజలు నష్టపోతున్నారని, అలాగే చనిపోయిన మేకలను కూడా విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట గోసుకొండ అర్జున్, గోసుకొండ స్వామి, రవీందర్, జగదీష్ ఉన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్

నాంపల్లి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ బత్తుల విజయ్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని అప్పటి ప్రభుత్వాలను డిమాండ్ చేసిన టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక విస్మరించడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పిన్నంటి నరేందర్‌రెడ్డి, తిప్పని స్వామిరెడ్డి, కర్నాటి శ్రీహరి, దొమ్మటి లింగస్వామి, బొడ్డుపల్లి గోవర్ధన్, దామెర సహదేవ్, జక్కుల రాజు, కామిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం కన్వీనర్‌గా మధు



నాంపల్లి: ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోషియేషన్ మండల కన్వీనర్‌గా నాంపల్లికి చెందిన కర్నాటి మధు సోమవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కన్వీనర్ బాధ్యతలు అప్పగించినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఫోటో వీడియోగ్రాఫర్లను ఆదుకొని గుర్తింపుకార్డులు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఆయా బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.



దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు

ఆసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించాలి

చండూరు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం చండూరులోని మాదగోని నర్సింహ భవన్‌లో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు వైద్యం అందడం లేదన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేవని, ఆసుపత్రులలో పూర్తి స్థాయి వైద్యసిబ్బంది లేక ఆసుపత్రులు వెలవెల బోతున్నాయని ఆయన ఆరోపించారు. మండల కేంద్రాల్లో 30 పడకల ఆసుపత్రులను, నియోజకవర్గ కేంద్రాల్లో 150పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈనెల 24న ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు రామలింగయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకట్‌రెడ్డి, కర్నాటి వెంకటేశం, జాల వెంకటేష్, ఇరిగి ప్రవీణ్, స్వామి, వెంకన్న, లింగస్వామి, శివ రామకృష్ణ, రాంబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి

చండూరు: నియోజకవర్గ ప్రజాప్రతినిధులు చొరవ చూపి మండల ఏర్పాటుకు సహకరించాలని గట్టుప్పల మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం, కో కన్వీనర్ బీమగాని మల్లేశం, సలహాదారుడు బీపీఎల్ గౌడ్‌లు అన్నారు. సోమవారం మండలం కోసం చేపట్టిన 315వరోజు దీక్షా శిబిరంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బోడ శంకర్, శంకరయ్య, సత్తయ్య, పెదగాని రాములు, ఎండీ రహీం, సీహెచ్ చంద్రమౌళీ, మాదగోని సత్తయ్య, కె.నగేష్, గుర్రం వెంకటేష్, రమేష్ నేత, శివ, శివలింగం, అంజయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్ 4
jyothimiryalguda@gmail.com
నల్లగొండ ● మంగళవారం 22 ఆగస్టు 2017
తిరుమలగిరి | హాలియా | నిడమనూరు | త్రిపురారం | పెద్దవూర | గుర్రంపోడు | నాగార్జునసాగర్

మండల స్థాయి ఆటల పోటీలు రేపు

హాలియా: పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు ఈనెల 22, 23 తేదీల్లో హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈవో తరి రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు వయస్సు ధృవీకరణ పత్రాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకువచ్చి సమర్పించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట పీడీలు రవి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ విద్య మిథ్యేనా



అలంకారప్రాయంగా కంప్యూటర్లు

హాలియా: ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగా తయారైంది. విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు ప్రభుత్వం హైస్కూళ్లలో కంప్యూటర్లను ఏర్పాటు చేసింది. కానీ కంప్యూటర్ విద్యను బోధించే ఉపాధ్యాయులను నియమించకపోవడంతో అవి మూలనపడ్డాయి. అనుముల మండలంలోని హాలియా, కొత్తపల్లి, చల్మారెడ్డిగూడెం, యాచారం, చింతగూడెం, మారేపల్లి, పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు కంప్యూటర్లు అందజేశారు. ప్రభుత్వం బోధన సిబ్బందిని నియమించకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. జిల్లాలో ఏజెన్సీల ద్వారా కంప్యూటర్ విద్య నేర్పించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం నిర్వీర్యమైంది. కంప్యూటర్ విద్యను ఆరు నుంచి పదోతరగతి విద్యార్థులకు బోధించాల్సి ఉంది. రెండు సంవత్సరాలుగా పాఠశాలల్లో కంప్యూటర్ గదులు బూజు పట్టిపోయాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఎల్‌కేజీ స్థాయి నుంచే విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించేందుకే ఆయా సంస్థల యజమాన్యాలు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులపై అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కానీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం సహ పాఠ్యాంశాలపై కూడా విద్యార్థులకు తర్ఫీదు అందించాల్సి ఉంది. పదోతరగతిలో కంప్యూటర్ విద్య పాఠ్యాంశంలో ఉన్నా బోధించే వారు కరువవడంతో విద్యార్థి ప్రగతిపై ప్రభావం పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి, కంప్యూటర్ విద్యను అందించాలని విద్యార్థుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయి



మా పాఠశాలలో ఉన్న కంప్యూటర్లు ఒక గదిలో తాళం వేసి ఉంచాడంతో బూజు పట్టాయి. మేము కూడా కంప్యూటర్ నేర్చుకుందామనుకున్నాం. కానీ టీచర్ లేకపోవడంతో శాపంగా మారింది. విద్యాశాఖ అధికారులు కంప్యూటర్ టీచర్‌ను నియమించాలి.

- సాయిశ్రీనివాస్, 10వ తరగతి

కంప్యూటర్ టీచర్ లేక బోధించలేకపోతున్నాం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం కంప్యూటర్లు ఏర్పాటు చేసినా ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించలేకపోతున్నాం. ఉన్న ఉపాధ్యాయులతోనే విద్యను అందించాలని చెబుతున్నా వారికి శిక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు ముందుకు రావడం లేదు.

- గుండా కృష్ణమూర్తి, హెచ్ఎం, జడ్పీహెచ్ హాలియా

ఇంటర్వ్యూ



శోభాయాత్రలో డీజేలు నిషేధం

● పార్థసారథి, సీఐ

ఆంధ్రజ్యోతి: గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతులు ఇస్తున్నారా?

సీఐ: శోభాయాత్రలో డీజేలకు అనుమతులు నిషేధం. ఇదే విషయంపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చింది. ఎవరైనా అతిక్రమించి డీజేలు ఏర్పాటు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: వినాయక మండపాలు ఏర్పాటు చేసే వారు ముందుగా అనుమతులు తీసుకోవాలా?

సీఐ: సర్కిల్ పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు విధిగా పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: హాలియాలో సీసీ కెమెరాలు పునరుద్ధరణ చేస్తున్నారా?

సీఐ: హాలియాలోని సీసీ కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని రిపేర్ చేయించి వినాయకచవితిలోపు సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నారా?

సీఐ: డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేయటకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపినా, ఊరేగింపుల్లో మద్యం తాగి నృత్యాలు చేసినా వారిపై కేసులు నమోదు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: ఉత్సవ కమిటీ వారికి మీరు ఇచ్చే సూచనలు ఏమిటి?

సీఐ: పండగలను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలి. మనకు సంతోషాన్నిచ్చేది ఇతర వ్యక్తికి అసౌకర్యకరంగా ఉండకుండా చూసుకుంటూ బాధ్యతగా ఉత్సాహంగా పండగ నిర్వహించుకోవాలి.

- హాలియా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: శ్రీధర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్): బూత్ స్థాయి బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల తొలి కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికలు లక్ష్యంగా బీజేపీ శ్రేణులు గ్రామ గ్రామాన మోదీ ప్రవేశపెడుతున్న సంస్కరణలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయలని సూచించారు. దేశంలో 17 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని తెలియజేస్తూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ విజయబావుటను ఎగురవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు చెన్ను వెంకట్‌నారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు కోట్ల నర్సింహారెడ్డి, మెండె అనిల్‌కుమార్, దండా ఎల్లారెడ్డి, నరేష్, వన్నెకంటి డేవిడ్, శాగం శ్రీనివాస్‌రెడ్డి, పాందునాయక్, నరేందర్‌రెడ్డి, దశరథ, జానారెడ్డి పాల్గొన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలి

పెద్దవూర: పెండింగ్‌లో ఉన్న గిరిజన విశ్వవిద్యాలయాన్ని వెంటనే నెలకొల్పాలని గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జీవీఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల గడుస్తున్నప్పటికీ గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల మెనిఫెస్టోలో గిరిజనులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా గిరిజనులను మోసంచేస్తున్నారని విమర్శించారు. 50 ఏళ్ల నిండిన ప్రతి గిరిజన రైతుకు రూ. 5వేలు పింఛన్, గిరిజన యువకులు నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీవీఎస్ జిల్లా అధ్యక్షుడు సర్దార్ నాయక్, లచ్చిరాం నాయక్, హరి, గోపి, పాండు, రవిందర్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దినేష్‌నాయక్

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న యూత్ సభ్యులు

త్రిపురారం: మండల కేంద్రంలోని విద్యానగర్‌లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని త్రిపురారం యూత్ సభ్యులు సర్పంచ్ ఆలంపల్లి రమణ జానయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపాలు లేకపోవడంతో విషపురుగుల సంచారం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

గుర్రంపోడు: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని కొండమల్లేపల్లి సీఐ శివరాంరెడ్డి అన్నారు. సోమవారం గుర్రంపోడులో రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల ఏర్పాటుకు, మైక్‌సెట్‌కు అనుమతి తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్‌వీ మండల కన్వీనర్ మహిమూద్, మక్కపల్లి సర్పంచ్ లెంకల అశోక్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నేలంటి నర్సింహ, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'టీ మాస్ సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలి'



సమావేశంలో మాట్లాడుతున్న గౌడసంఘం నాయకులు

హాలియా: జిల్లా కేంద్రంలో ఈనెల 23న జరిగే టీ మాస్ ఆవిర్భావ సభకు గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాకునూరి నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు అన్ని రంగాలల్లో బీసీలు అట్టడుగున ఉన్నారని పేర్కొన్నారు. లిక్కర్ పెరగడంతో గీత కార్మికుల వృత్తి తగ్గిపోయిందని, తద్వారా వృత్తులపై ఆధారపడిన వారు కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీరికి బ్యాంకు రుణసదుపాయం కల్పించాలన్నారు. అదే విధంగా గీత కార్మికులకు 5వేల పింఛన్ ఇవ్వాలని, అందరికి డబుల్‌బెడ్ రూం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు జవ్వాజి వెంకటేశ్వర్లు, రావుల వెంకటేశ్వర్లుగౌడ్, సత్యంగౌడ్, బురుగు సైదులు, ఐతబోయిన పాపయ్య, రావుల శ్రీనివాస్, నాగరాజు, కిలారి కృష్ణ, రావుల సత్యం, చలమల వెంకన్న, అంజయ్య, కిలారి రమేష్, సోమయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

నిడమనూరు: నల్లగొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 23న నిర్వహించనున్న టీ మాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కోమటి వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో టీ మాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభాలో 93 శాతం ఉన్న దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఐక్య వేదిక ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పోదిల శ్రీనివాస్, బక్కతట్ల శ్రీనివాసు, బొల్లం రవి, పిల్లి రాజుయాదవ్, కంచి శ్రీనివాస్, మెరుగు మధు, విశ్వనాథుల రమేష్, కల్లూరి ఉదయ్, సంకూరి రాంబాబు, మంద తిరుపతయ్య, జామవా, రవి, రాము, సైదులు, శివ, కరుణాకర్, ఏసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గుర్రంపోడు: గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొల్లం లింగస్వామికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 28ల చెక్కును టీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ నోముల నర్సింహయ్య సోమవారం అందజేశారు.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
ఆగస్టు 5వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: నేనే రాజు నేనే మంత్రి

ఆంధ్రజ్యోతి
5
దేవరకొండ
dvk.abn
@gmail.com
నల్లగొండ ● మంగళవారం 22 ఆగస్టు 2017
దేవరకొండ | పీ.ఏ.పల్లి | చింతపల్లి | డిండి | చందంపేట | నేరేడుగొమ్ము | కొండమల్లేపల్లి

దేవరకొండ మండల అభివృద్ధికి భారీగా నిధులు : ఎమ్మెల్యే రవీంద్ర

దేవరకొండ టౌన్ : దేవరకొండ మండలంలోని పది గ్రామపంచాయతీల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం వంద కోట్లు మంజూరు చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత రవీంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.15 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.85 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దేవరకొండ పట్టణం తోపాటు మండలంలోని గ్రామపంచాయతీల్లో డ్రైనేజీలు, వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు ఈ నిధులు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్వ్యూ



ప్రతిఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి

రామకృష్ణ, ఎంపీడీవో

ఆంధ్రజ్యోతి : మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం ఎలా ఉంది?

ఎంపీడీవో : మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం మరుగుదొడ్డి కలిగి ఉండాలని అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఇప్పటి వరకు ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి?

ఎంపీడీవో : మండలంలోని పది గ్రామాలు, వాటి పరిధిలోని ఆవాసా ప్రాంతాల్లో 80 శాతానికి పైగా మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి.

ఆంధ్రజ్యోతి : మరుగుదొడ్లు నిర్మించు కున్నవారికి బిల్లులు అందడంలేదు. వాటి పరిస్థితి ఏమిటి?

ఎంపీడీవో : మరుగుదొడ్లు నిర్మించుకొని బిల్లులు అందనివారి వివరాలు సేకరి స్తున్నాం. త్వరలోనే వారందరికీ బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటాం.

- చందంపేట

మొరాయిస్తున్న నెట్ వ్యవస్థ

- ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేయని ఆన్‌లైన్ విధానం
- ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు

చందంపేట : చందంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్ వ్యవస్థ మొరాయిస్తుంది. నెలల తర బడి నెట్ సౌకర్యం లేక ఆన్‌లైన్ పనిచేయక ధృవీకరణ పత్రాల కోసం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు అవస్థలు పడుతు న్నారు. ఆన్‌లైన్, నెట్ వ్యవస్థ పనిచేయక ఇబ్బందులు పడు తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్, ఎమ్మార్సీ కేంద్రాలతోపాటు బ్యాంక్, మీసేవా కేంద్రాలలో ఆన్‌లైన్ విధానం పనిచేయడంలేదు. మండల పరి షత్ కార్యాలయంలో నెట్‌కు సంబంధించి బిల్లు కట్టకపోవడంతో రెండునెలల క్రితమే నెట్‌ను తొలగించారు. దీంతో ఉపాధి బిల్లు లురాక వివిధ రకాల పింఛన్లు నిలిచిపోయి వాటి వివరాలు తెలుసుకోవడానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ పనిచేయకపోవ డంతో భూమి రికార్డులు ఆన్‌లైన్ చేయించుకోవడానికి వచ్చే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట రుణాల కోసం బ్యాంక్ పనిమీద వచ్చే రైతులు బ్యాంకుల్లో ఆన్‌లైన్ పనిచేయక, మీసేవా కేంద్రాలలో నెట్‌సౌకర్యంలేక పహాణీలు, ఆర్ఓఆర్ ధృవీకరణ పత్రాల కోసం రోజుల తరబడి ప్రదక్షిణలు చేస్తు న్నారు. అధికారులు స్పందించి ఆన్‌లైన్, నెట్ సౌకర్యాలను పున రుద్ధరించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్నాం



బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకోవా లంటే తహసీల్దార్ కార్యాలయంతోపాటు మీసేవా కేంద్రాల్లో పహాణీలు, ఆర్ఓఆర్ ధృవీకరణ పత్రాలు పొందాలి. వాటి కోసం రోజుల తరబడి తిరుగుతున్నప్పటికీ చేతికందడం లేదు. ఇందేదని అడిగితే ఆన్‌లైన్, నెట్‌వ్యవస్థ పనిచేయడం లేదని సిబ్బంది తెలుపుతున్నారు.

- ఎండీ నసీర్, చందంపేట



ఆన్‌లైన్ పనిచేయకపోవడంతో ఖాళీగా ఉన్న కంప్యూటర్లు

వ్యాధి నిరోధక శక్తి టీకాలను వేయించాలి

● ఆర్డీవో లింగ్యానాయక్

కొండమల్లేపల్లి : చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి వారిని వ్యాధుల నుంచి విముక్తి చేయాలని దేవర కొండ ఆర్డీవో లింగ్యానాయక్ అన్నారు. సోమవారం కొండమల్లే పల్లి మండల కేంద్రం కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 9 నెలల నుంచి 15సంవత్సరాలలోపు వయస్సుగలవారు పిల్లలకు మెజిల్స్ తట్టు, రుబెల్లా టీకాలు వేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఉచితంగా ఈ టీకాలను వేస్తారని తెలిపారు. మండల కేంద్రంలో 19, 21 తేదీల్లో 7వేల 500ల మందికి టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి రంజిత్‌కుమార్, సీహెచ్‌వో నరహరి, హెచ్ఈ అనసూయ, హెచ్ఈవో విజయ్‌ప్రసాద్, సూపర్‌వైజర్లు రాణి, ప్రేమలత, ఏఎన్ఎంలు తిరుపతమ్మ, సిబ్బంది రవి, లింగయ్య, విజయ్, వినోద్‌తో పాటు పలువురు ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

నేడు కొండమల్లేపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండ ల కేంద్రంలో 132 కేవీ సబ్‌స్టేషన్ విద్యుత్ మరమ్మతులకు గురైంది. దీంతో కొండమల్లే పల్లి మండలంతోపాటు గుర్రంపోడు, చింత పల్లి, పీఏపల్లి మండలాలలో మంగళవారం ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యు త్ ఏఈ సీతారాములు సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు.

విద్యార్థులందరికీ బస్‌పాస్‌లు ఇవ్వాలి : పీడీఎస్‌యూ

దేవరకొండ టౌన్ : విద్యార్థులందరికీ ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో దేవరకొండ బస్ డిపో ఎదుట ధర్నా నిర్వహిం చారు. ధర్నాను ఉద్దేశించి పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నూనె సురేష్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థు లకు ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిం చాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల సమయానుకూలంగా బస్సు లు నడపాలని అన్నారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, బాబులాల్, మహేష్, వినోద్, జివన్, అంజి, నవీన్, సంధ్యా, పల్లవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



డిపో ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ప్రజావాణితో సమస్యల పరిష్కారం : ఎంపీడీవో



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

చింతపల్లి : ప్రజావాణితో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీడీవో ఆర్.మమతబాయి అన్నారు. సోమ వారం ఎంపీపీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారు లపై కలెక్టర్‌కు నివేదిక పంపించనున్నట్లు పేర్కొన్నారు. కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రామలింగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యువరాజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవ వెంకటమ్మ, ఈవో ఆర్డీ వి.నర్సింహ, మండల పరిషత్ సూపరిండెంట్ కెవెన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

డిండి : డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో సీట్ల భర్తీ కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 22 నుంచి 28లోగా ఆన్‌లైన్‌లో దర ఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

● మండల సర్వసభ్య సమావేశం రేపు

డిండి : డిండి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 23న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని సూచించారు.

● కౌన్సిలింగ్‌పై విచారణ నిర్వహించాలి

దేవరకొండ టౌన్ : పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశా లలో సీట్ల భర్తీపై నిర్వహించిన మూడో విడత కౌన్సిలింగ్‌పై విచారణ నిర్వహించాలని ఏబీవీపీ నగర కార్యదర్శి అంకిరి గిరి, ఎంజీ యూనివర్సిటీ అధికారులను కోరారు. ఆన్‌లైన్‌లో జరిగిన అవకతవకలు, సీట్ల రద్దు తదితర అంశాలపై విచా రణ నిర్వహించి నాలుగో విడత కౌన్సిలింగ్ చేపట్టాలని కోరారు.

● రేపటినుంచి మండలస్థాయి స్కూల్ గేమ్స్

కొండమల్లేపల్లి : మండలస్థాయి స్కూల్ గేమ్స్‌ను ఈనెల 23న కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హిస్తున్నట్లు ఎంఈవో నర్ర గోపాల్‌రెడ్డి, స్కూల్స్ గేమ్స్ సెక్రటరి భావన సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పోటీలకు అండర్-14, అండర్-17 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థు లు అన్ని అర్హతలు కలిగి ఉన్నవారు అర్హులని, విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

● మహాధర్నాను విజయవంతం చేయాలి

దేవరకొండ టౌన్ : ఉపాధ్యాయ, ఉద్యోగసంఘాల ఆధ్వ ర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నా ను విజయవంతం చేయాలని సోమవారం దేవరకొండలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి నూతన పింఛన్ విధానాన్ని అమలు చేయాలని నిర్వ హించే మహాధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణాకాంత్, మధు, శ్రీను, కోటే శ్వర్, నిఖిల్, ప్రశాంత్, రాములు, శ్రీను పాల్గొన్నారు.

● గుడిని కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

డిండి : వెనుకబడిన సంచార జాతులవారు ఏర్పాటు చేసు కున్న బంగారు మైసమ్మ గుడిని కూల్చిన వారిపై చర్య తీసుకో వాలని మండల కుల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్య దర్శి సింగజోగి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 20న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయ ఆవ రణలోని శివలింగాన్ని ధ్వంసం చేశారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకా య 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - నేనేరాజు నేనే మంత్రి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 16వరకు బుక్ చేసుకున్న హెచ్ పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చందంపేట మండలం లో మంగళారం గ్యాస్ సరఫరా చేస్తారు.

సత్వర సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్‌డే

వేములపల్లి: ప్రజల ప్రయోజనార్థం సత్వర సమస్యల పరిష్కారానికై తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డేను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దేశ్యానాయక్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రతివారం తహసీల్దార్ కార్యాలయంలోనే గ్రీవెన్స్‌డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వారం వివిధ శాఖలకు సంబంధించి 15దరఖాస్తులు స్వీకరించామని వీటన్నింటినీ పరిశీలించి త్వరలోనే పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంఈవో వీరయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజరాజేశ్వరి, సునిత, ఏపీఎం అణుక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'కార్పొరేషన్ రుణాలు అందించాలి'

దామరచర్ల : ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ రుణాలు తక్షణమే అందించాలని ఎల్‌హెచ్‌పీఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సో మవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ యువత అధికంగా ఉన్న ప్రాంతాల్లో సమగ్ర సర్వే నిర్వహించి పెద్ద మొత్తంలో ఉపాధి కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు మచ్చ శ్యాంమాదిగ, పరంగి సురేష్, శివనాయక్, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.

టీమాస్ సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: కార్మికుల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఈ నెల 23న జిల్లా కేంద్రంలో నిర్వహించే టీమాస్ మహాసభను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగుంట్ల సోమయ్య అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సభకు సీఐటీయుతో పాటు వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు హాజరవుతారని తెలిపారు. సభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. అనంతరం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు మహ్మద్ బిన్‌సయ్యద్, సంఘ నాయకులు కె.మల్లయ్య, కేశవులు, ఎం. మల్లయ్య, ప్రసాద్, జాఫర్, అంజయ్య, లాలయ్య, వెంకట్రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.60, వంకాయ 30, పచ్చిమిర్చి 44, బెండ 24, దొండ 24, దోసకాయ30, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	జయ జానకి నాయక
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

ఆదమరిస్తే అంతే..

- కూలిన రైలింగ్ పిల్లర్లు
- గుంతలు పడి చువ్వలు తేలిన వంతెన
- భయంగా వంతెనపై ప్రయాణం
- పట్టించుకోని అధికారులు



గుంతలు ప్రమాదకరంగా మారిన వంతెన

దామరచర్ల : మండలం పరిధిలోని గణేష్‌పహాడ్ గ్రామానికి వెళ్లే దారిలో మూసీనదిపై నిర్మించిన వంతెన ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు జాన్‌పహాడ్, డెక్కన్ సిమెంట్, పెన్నా సిమెంట్‌లతోపాటు పలు పరిశ్రమలకు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. వంతెన నిర్మించిన నాటి నుంచి మరమ్మతులు నిర్వహించక పోవటంతో పెచ్చులు లేచిపోయి గుంతలు పడ్డాయి. ఇనుప చువ్వలు లేచి ప్రమాదకరంగా ఉన్నాయి. వంతెనపై ఏర్పాటు చేసిన రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వంతెనపై రాత్రి వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాల ఫోకస్ లైట్లకు మార్జిన్ కనిపించక వాహనాలు రక్షణ గోడలను ఢీకొట్టడంతో చాలా భాగం ధ్వంసమయ్యాయి.

దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహన చోదకులు భయాందోళనకు గురౌతున్నారు. అధికారులు స్పందించి వంతెన మరమ్మతులతోపాటు రెయిలింగ్ నిర్మించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయాలి



వంతెన నిర్మించినప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులు నిర్వహించలేదు. వంతెన పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారింది. దీనిపై ప్రయాణించాలంటే భయాందోళనకు గురౌతున్నాం. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలి.

\- పోలేపల్లి గోపయ్య, బొత్తలపాలెం



ధ్వంసమైన రెయిలింగ్ పిల్లర్స్

సమస్యల సత్వర పరిష్కారానికే గ్రీవెన్స్‌డే: ఆర్డీవో

మిర్యాలగూడ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రతీ వారం గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో కిషన్‌రావు తెలిపారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం వివిధ శాఖల అధికారులతో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలి కృష్ణారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● కాగా బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ల సన్నబియ్యాన్ని అక్రమ రవాణా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, పట్టణ శివారులోని తన భూమి అన్యాక్రాంతమైందని, విచారణ జరిపి తన భూమిని తనకు ఇప్పించాలని కోరుతూ పట్టణంలోని శివాలయం వీధికి చెందిన ఎండీ.సత్తార్ ఆర్డీవోకు వినతిపత్రాలు అందజేశారు. వినతిపత్రాలు అందించిన వారిలో నాయకులు అశోక్, మహేష్, ప్రసాద్, సైదులు, మధు, మైమున్నిసాబేగం, గౌస్ బాబా, జమర్ పాల్గొన్నారు.



గ్రీవెన్స్‌డేలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో

అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మించాలి



సీడీపీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎస్‌యూఐ

మిర్యాలగూడ అర్బన్ : వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ నాయకులు పట్టణంలోని రూరల్ ఐసీడీఎస్ కార్యాలయంలో ఇన్‌చార్జి సీడీపీవో ఇందిర, సూపర్‌వైజర్ రాజరాజేశ్వరిలకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్రనాయకుడు బొంగర్ల వినోద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం గ్రామశివారులో ఉండటంతో పిచ్చిమొక్కలు, కంపచెట్లు దట్టంగా పెరిగి పాములు, విషపురుగులు సంచరిస్తున్నాయన్నారు. దీంతో కేంద్రానికి వచ్చే పిల్లలు, బాలింతలు, గర్భిణీలు భయాందోళనకు లోనవుతున్నారని అధికారులకు వివరించినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో ఎన్ఎస్‌యూఐ నాయకులు దైద రాంబాబు, పుట్టల శ్రీహరి, రవి, సతీష్, రామకృష్ణ తదితరులున్నారు.

నేటి నుంచి మండలస్థాయి పాఠశాల క్రీడలు

మిర్యాలగూడ టౌన్: మండల స్థాయి పాఠశాల క్రీడలు నేటి నుంచి నిర్వహించనున్నట్లు ఎంఈవో చాంప్లానాయక్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మాట్లాడుతూ జూనియర్, సీనియర్ విభాగాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్‌తో పాటు అథ్లెటిక్స్‌లో క్రీడలు నిర్వహిస్తామన్నారు. క్రీడల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను పీడీ, పీఈటీలతో కలిసి ఆయన పరిశీలించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంఈవో

బంగారు తెలంగాణ కోసం పనిచేయాలి

మిర్యాలగూడ టౌన్: విద్యార్థి సంఘాల నాయకులు బంగారు తెలంగాణ కోసం పనిచేయాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన్న శ్రీనివాస్ బంగారు తెలంగాణ ఆవిర్భవం కోసం నిరంతర కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు మహేష్, రమేష్, శ్రీనాథ్, రూకేష్, కిరణ్, ఇమ్రాన్, అఖిల్, సంతోష్, సైదులు, నవీన్, శ్రీకాంత్, గౌతమ్, వెంకటేష్, నరేష్, అనిల్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

మిర్యాలగూడ టౌన్: సంఘసంస్కర్త రాజా బహద్దూర్ కోత్వాల్ వెంకటరామారెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించనున్న శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నంద్యాల కృపాకర్‌రెడ్డి, అనుముల మధుసూధన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రెడ్డి హాస్టల్ శతాబ్ధి ఉత్సవాల పోస్టర్‌ను సోమవారం స్థానికంగా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నేడు రంగారెడ్డి జిల్లా బుద్వేల్, రాజేంద్రనగర్‌లో నిర్వహించే ఉత్సవాలకు సీఎం కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి సంఘ నాయకులు, సంఘ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొడిదెల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: జడ్పీటీసీ

దామరచర్ల : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ కేతావత్ శంకర్‌నాయక్, ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడల్లో విద్యార్థులు ప్రతిభచూపాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో చాంప్లానాయక్, హెచ్‌ఎంలు గార్లాసు సత్యనారాయణ, నేతల వేణు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు 'బతుకమ్మ' చీరలు



సద్దుల బతుకమ్మకు ముందే పంపిణీ

కార్యాచరణ సిద్ధం చేసిన అధికారులు

జిల్లాలో 5లక్షల7వేల800 మంది లబ్ధిదారులు

చౌకధరల దుకాణం నుంచి అందజేత

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేసేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. సద్దుల బతుకమ్మకు ముందే పంపిణీ కార్యక్రమం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేనేత చీరలను సేకరించారు. ఓవైపు చేనేత కార్మికులను ఆదుకోవడంతో పాటు మహిళలకు పండుగకు కానుకగా చీరలను ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించారు. చేనేత చీరలను పెద్దఎత్తున కొనుగోళ్లు చేసిన ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలకు పండుగ కానుకగా ఇవ్వనున్నారు. ఆహార భద్రత కార్డులు పొందిన కుటుంబాలకు ఈ చీరలను ఇవ్వనున్నారు. వచ్చే నెల 20వ తేదీన సద్దుల బతుకమ్మ పండుగ జరగనుంది. అంతకుముందు చీరలను మహిళలకు అందజేస్తే ఉపయోగం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. కోట్ల రూపాయలను వెచ్చించి చేనేత కార్మికులు, సంఘాల నుంచి చీరలను ఇప్పటికే ప్రభుత్వం కొనుగోలు చేసింది. వీటన్నింటినీ జిల్లాకు చేరవేయనుంది. పౌరసరఫరాల శాఖ ఆహారభద్రత కార్డులను ఎంత మేరకు ఇచ్చిందనే దానిపై సమాచారం సేకరించిన ప్రభుత్వం వాటి ఆధారంగానే మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నారు. మొత్తానికి దసరా పండుగకు ముందు వచ్చే బతుకమ్మ పండుగకు మహిళలకు వరంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

18 ఏళ్లు నిండిన వారికి చీరలు...

తెలంగాణ ప్రభుత్వం ఆలోచన, సూచనల మేరకు అధికారులు 18 ఏళ్లు నిండిన యువతులతోపాటు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. ఈ చీరలతో పాటు గిఫ్ట్‌ప్యాక్‌ను అందించాలని నిర్ణయించారు. సుమారు రూ.1500 నుంచి రూ.2వేల వరకు గిఫ్ట్‌ను రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం చీరల పంపిణీ వరకే పరిమితం అవుతుందా, లేక కుటుంబంలోని ఇతర సభ్యులకు కూడా కొత్త దుస్తులను అందిస్తారా అనేది తెలియాల్సి ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి కొత్త బట్టలను అందజేయాలని భావిస్తున్నారు.

5లక్షల7వేలకు పైగా...

బతుకమ్మ చీరలు జిల్లాలోని తెల్లరేషన్ కార్డులు (ఆహార భద్రత కార్డులు) ఉన్న వారికి ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జిల్లాలో మొత్తం ఆహారభద్రత కార్డుదారులతో పాటు అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు ఉన్న వారు మొత్తం 4లక్షల50వేల30 మంది ఉన్నారు. ఇందులో ఆహారభద్రత కార్డుదారులు 4,21,016, అంత్యోదయ 28,940, అన్నపూర్ణ కార్డులు 74 ఉన్నాయి. అయితే ఈ కార్డుదారుల కుటుంబంలో మొత్తం 13లక్షల69వేల051 మంది ఉన్నారు. ఇక ఇందులో యువతులు, మహిళలు మొత్తం 5లక్షల7వేల800 మంది ఉన్నారు. వీరందరికీ జిల్లాలో 990 చౌకధరల దుకాణాల ద్వారా చీరలను పంపిణీ చేయనున్నారు. అయితే సద్దుల బతుకమ్మకు ముందు జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో ఈ చీరలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపికపై తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, చేనేత జౌళిశాఖ, వీఆర్వోలు, ఇతర అనుబంధ శాఖల అధికారులతో చర్చిస్తున్నారు. నిరుపేద మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోత్సవాలతో నిర్వహించుకోవడం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మరో వారంరోజుల్లో ఇతర కుటుంబ సభ్యులందరికీ దసరా కానుగా కొత్త బట్టలు పంపిణీ విషయంపై ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయి. అయితే ఒక్క చీరల పంపిణీ వరకే ఈ కార్యక్రమం ఉంటుందా, వాటితో పాటు దసరాకు కొత్త బట్టలు కూడా అందరికీ ఇస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రంజాన్, కిస్మస్ పండుగల సందర్భంగా పెద్దఎత్తున నిరుపేద ప్రజలకు కొత్త దుస్తులను బహుమతి రూపంలో అందజేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మహిళలకు బతుకమ్మ చీరలు ఇస్తున్న ప్రభుత్వం దసరా సందర్భంగా నిరుపేదలకు కొత్త బట్టలు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టే అవకాశాలు ఉన్నాయి.



ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న సెర్ప్ ఉద్యోగులు

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

నల్లగొండ టౌన్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల సమాఖ్య అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్లు చేపట్టిన సమ్మె కొనసాగుతూనే ఉంది. ఉద్యోగులు సోమవారం 6వ రోజు సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఒంటికాలిపై నిల్చొని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సెర్ప్ మండల అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం మాట్లాడుతూ 12 ఏళ్లుగా మండల సమాఖ్యలను నమ్ముకొని పనిచేస్తున్న వారికి ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. సెర్ప్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు సెలవుతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఇ.పద్మ, కోశాధికారి కె.ఇంద్రమ్మ, వెంకట్, శంకర్, ఎ.దుర్గ, ఎ.రాణి, జి.హైమావతి, రాజు, షన్ముఖచారి, అనురాధ, కవిత, పద్మ, గీత, రాజ్యం, కవిత పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో

ముగ్గురు ఏడీఈల బదిలీ

నల్లగొండ టౌన్: విద్యుత్ శాఖ ఉమ్మడి సర్కిల్ పరిధిలో ముగ్గురు ఏడీఈలను బదిలీ చేస్తూ ఆ సంస్థ సీఎండీ రఘుమారెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొండ సర్కిల్ కార్యాలయంలో పని చేస్తున్న కమర్షియల్ ఏడీఈ సీహెచ్ ప్రవీణ్‌కుమార్‌ను కరీంనగర్ సర్కిల్ పరిధిలో గల ఎల్బీనగర్ ఆపరేషన్స్ ఏడీఈగా, టెక్నికల్ ఏడీఈగా పని చేస్తున్న పద్మను రామన్నపేటకు బదిలీ చేశారు. ఇప్పటివరకు రామన్నపేట ఏడీఈగా పని చేస్తున్న నాగిరెడ్డిని ఇటీవల పునర్విభజన అనంతరం కొత్తగా ఏర్పాటైన చౌటుప్పల్ సబ్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అయితే నల్లగొండ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన కమర్షియల్, టెక్నికల్ ఏడీఈల స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● **కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్**



సమావేశంలో మాట్లాడుతున్న గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

నల్లగొండ టౌన్: వినాయక చవితి, నిమజ్జన ఉత్సవాలను, బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, డీఎస్పీలు సంబంధిత శాంతి సంఘం సభ్యులతో సమావేశాలు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఎస్పీ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు పర్వదినాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు సంబంధించి వినాయక విగ్రహాలు పెట్టిన ప్రాంతాల్లో, ఊరేగింపు సమయాల్లో ప్రమాదాలను జరగకుండా చూసేందుకు విద్యుత్, ఫైర్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి రవాణాదారులపై కఠినచర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. దీనిపై జిల్లాలో ఆరు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి, డీఆర్వో ఖీమ్యానాయక్, డీఆర్డీవో ఆర్.అంజయ్య, జడ్పీ సీఈవో హనుమానాయక్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులతో పర్యావరణ రక్షణ



మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రాధిక

● **జాతీయ హరితదళాల రాష్ట్ర ప్రాజెక్టు అధికారి రాధిక**

నల్లగొండ: ప్రభుత్వం చేపడుతున్న హరిత తెలంగాణోద్యమంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని జాతీయ హరితదళాల రాష్ట్ర ప్రాజెక్టు అధికారి రాధిక అన్నారు. విద్యాశాఖ, జిల్లా జాతీయ హరితదళాల ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారయ్యే వినాయక ప్రతిమల వల్ల చెరువులు, కుంటలు, అందులోని నీరు కలుషితమై కాలుష్యానికి కారణమవుతున్నాయని అన్నారు. ఆ వినాయక విగ్రహాల రంగులతో ప్రమాదకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మట్టి గణపతి-పర్యావరణ గణపతి అతి తక్కువ ఖర్చుతో తయారై పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన విగ్రహాలనే వాడాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి, హరితదళాల జిల్లా కోఆర్డినేటర్ వనం లక్ష్మీపతి మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసి ఏకో గణపతి ప్రతిమలతోనే వినాయక పర్వదినాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న మూఢ నమ్మకాలను నిర్మూలించేందుకు సైన్స్ పాత్రను మ్యాజిక్ ద్వారా తెలిపి విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలోని 12 ఉన్నత పాఠశాలల నుంచి 340 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అబ్జల్ భేగం, ఉపాధ్యాయులు విఠల్, ఉమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట

ఒక దారి మూసుకుపోయినప్పుడు తప్పకుండా మరోదారి తెరిచి ఉంటుంది. దాన్ని గుర్తించగలగడమే విజయానికి మార్గం.



● గ్రహంబెల్

సమాచారం

27న కేటీఆర్ రాక..?

రామగిరి: పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రానికి రానున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ఆస్పత్రి, అమృత్ పథకానికి సంబంధించిన ట్యాంకులను ఆయన ప్రారంభించనున్నట్లు తెలిసింది. కేటీఆర్ 27వ తేదీన వస్తున్నారన్న సమాచారంతోనే కలెక్టర్, ఆర్డీవో, మునిసిపల్ కమిషనర్‌తో పాటు అధికారులు రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని పార్కులు, ఎస్టీపీ పనులు, అమృత్ పథకం వంటి పనులను పరిశీలించినట్లు తెలిసింది.

ఓపెన్ స్కూల్, ఇంటర్ ప్రవేశానికి

దరఖాస్తు చేసుకోవాలి

నల్లగొండ: ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్, పదో తరగతిలో ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు డీఈవో చంద్రమోహన్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎం.మంగళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు దరఖాస్తుల ఫారాల అమ్మకం, 17 నుంచి సెప్టెంబర్ 4 వరకు నిర్ణీత రుసుముతో, సెప్టెంబర్ 5 నుంచి 14వ తేదీ వరకు ఆలస్య రుసుముతో దరఖాస్తు ఫారాలను సమర్పించాలని సూచించారు.

రేపటి నుంచి పారామెడికల్

కోర్సులకు కౌన్సెలింగ్

నల్లగొండ అర్బన్: ప్రస్తుత విద్యా సంవత్సరానికి జిల్లాలో పారా మెడికల్ కోర్సుల ప్రవేశానికి ఈ నెల 23 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ భానుప్రసాద్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 23న డీఎంపీహెచ్ఏ(ఎం), 24న డీఎంఎస్‌టీ, 26న డీఎంఎల్‌టీ, డీఆర్‌జీఏ కోర్సులకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు.

గాల్లో తేలినట్టుందే!



- ఎయిర్‌బస్ ప్రయాణం డైరెక్టర్ల కల
- అధ్యయనం పేరిట పర్యటనకు యోచన
- సహకార వ్యవస్థలేని చోటికి వెళ్లాలన్న నిర్ణయంపై విమర్శలు
- బోనస్ కోసం అడ్డుపడుతున్న ఉద్యోగులు
- అధికారుల నిర్ణయాలపై ఆర్బీఐ నజర్!
- ఇదీ డీసీసీబీ కహానీ...

(నల్లగొండ)

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 30 బ్రాంచ్‌లు, 107 సొసైటీల పరిధిలో లక్షన్నర మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. దేవరకొండ బ్యాంకులో జరిగిన రూ.12కోట్ల అక్రమాలు మొదలు ఇప్పటి వరకు జరుగుతున్న లోపాలు సరిదిద్దే ఆలోచనకు సహకార అధికారులు రాకపోగా, వారిపై చర్యలు తీసుకొని పాలనను గాడిలో పెట్టాలన్న ఆలోచనకు పాలకవర్గానికి లేకపోవడం చర్చనీయాంశమైంది. మరో ఆరునెలల్లో ప్రస్తుత పాలకవర్గం గడువు పూర్తి కానుంది. ఆ తర్వాత ప్రత్యేక అధికారి పాలన వస్తుందా, లేక పాలకవర్గం గడువు పెంచుతారా అన్నది పక్కనపెడితే లక్షన్నర రైతుల సంక్షేమం కోసం ఉన్న కొద్ది సమయంలో చర్యలు తీసుకోవాలన్న ఆలోచనను డైరెక్టర్లు మరిచి అధ్యయనం పేరిట విమానం ఎక్కాలన్న కుతూహలాన్ని చాటుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా సరిహద్దులో ఉన్న వరంగల్ జిల్లా పాలకవర్గం రద్దయినా ఇక్కడి సహకార అధికారులు, పాలకవర్గంలో మార్పు రావడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్‌లో ప్రతిపక్షానికి చెందిన పాలకవర్గం ఉండటంతో ప్రభుత్వం రద్దు చేసిందని, ఇక్కడ అధికార పార్టీ వారుండటంతో చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దేవరకొండ బ్యాంకులో రూ.12కోట్లు స్వాహా అయినా, మైనార్టీ గ్రూపుల పేరిట కోటిన్నర రూపాయలు వృథా అయి ఇప్పటి వరకు రికవరీ కాకపోయినా పట్టించుకోకపోవడం అందుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

● మరోసారి సమావేశానికి నిర్ణయం

బోనస్ రూపంలో ఒక నెల వేతనం రూ.53లక్షలు ఇవ్వాలని 350 మంది సహకార ఉద్యోగులు కోరగా, దీన్ని పాలకవర్గం తిరస్కరించింది. కొద్ది నెలల క్రితమే డీసీసీబీకి ఆరున్నర కోట్ల లాభాలు రావడంతో నాలుగున్నర కోట్లు ఎరియర్స్ రూపంలో ఇచ్చామని, మళ్లీ బోనస్ అంటే ఇప్పట్లో సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ప్రస్తుతం డీసీసీబీ మరో రూ.2కోట్ల లాభాల్లో ఉన్నందున అందులో నుంచి బోనస్ ఇస్తే తప్పేముందని అధికారులు ప్రశ్నిస్తున్నారు. లాభాలు వచ్చినప్పుడల్లా ఉద్యోగులు డిమాండ్ చేసిన మొత్తం ఇస్తూ పోతే బ్యాంకు ఏమవుతుందన్న ప్రశ్నను పలువురు లేవనెత్తుతున్నారు. అయితే బ్యాంకు లాభాల్లో ఉన్నందునే విమాన ప్రయాణానికి డైరెక్టర్లు సిద్ధమయ్యారని, గతంలో చైర్మన్‌లు, డైరెక్టర్లు కేరళకు అధ్యయన వెళ్లినా తాము సహకరించామని, ఇప్పుడు ఎయిర్ బస్ ప్రయాణం చేయాలంటే డిమాండ్లకు ఒప్పుకోవాలంటూ ఉద్యోగులు భీష్మించారు. దీంతో పాలకవర్గం సైతం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇటు డైరెక్టర్ల ఎయిర్‌బస్ ప్రయాణ కోరిక, అటు ఉద్యోగుల బోనస్ వ్యవహారం పాలకవర్గానికి తలనొప్పి మారింది. ఇదిలా ఉండగా డీసీసీబీలోని కొందరు అధికారుల నిర్ణయాలపై ఆర్బీఐ దృష్టి సారించినట్లు తెలిసింది. నాబార్డుతోపాటు టెస్కాబ్‌కు కూడా సహకార కేంద్ర బ్యాంకు నిర్ణయాలు ఎప్పటికప్పుడు చేరుతున్నాయి. మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు పనిచేయడం లేదన్న ఆర్బీఐ గుర్తించినట్టు సమాచారం. మొత్తానికి ఎయిర్ బస్ ప్రయాణంపై ఆశ పెట్టుకున్న డైరెక్టర్లు త్వరలో జరిగే ఎంసీ మీటింగ్‌లో చర్చించాలని నిర్ణయించినట్లు సమాచారం.

● సహకార వ్యవస్థ లేని చోటికి ప్రయాణం!

డీసీసీబీ అధికారులతోపాటు పాలకవర్గ సభ్యులు గతంలో జరిగిన ఎంసీ మీటింగ్‌లో ఎజెండాలో లేకుండానే ఇతర దేశాల ప్రయాణాలకు నిర్ణయించారు. ఎంసీ మీటింగ్ తీర్మానం లేకుండా నిధులు కేటాయించేందుకు అధికారులు సిద్ధం కావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం 8 మంది డైరెక్టర్లు వారి పాస్ పోర్టులను వీసాల కోసం అధికారులకు ఇచ్చారు. మిగతా వారు పాస్ పోర్టులు సిద్ధం చేసుకుంటున్నారు. పాస్ పోర్టు ఇచ్చిన అనంతరం వీసాలకు దరఖాస్తు చేసి విదేశీ ప్రయాణానికివెళ్లాలని అందరూ నిర్ణయించారు. కొంతమంది డైరెక్టర్లకు సుదూర ప్రాంతమైన దేశాలకు వెళ్లాలన్న ఉత్సాహంలో ఉన్నారు. అయితే వారు వెళ్లాలనుకుంటున్న దేశాల్లో కో-ఆపరేటివ్ వ్యవస్థ లేదని తెలిసింది. ఒకవేళ ఉన్నా పకడ్బందీగా, బలమైన వ్యవస్థ లేని చోటకు ఈ డైరెక్టర్లు వెళ్లి చేసే అధ్యయనం ఏంటో అన్న చర్చ సాగుతోంది. కొన్ని నెలల క్రితం 107 సొసైటీల నుంచి ఒక్కో సొసైటీ ద్వారా రూ.20వేలు డ్రా చేసి కేరళకు వెళ్లి వచ్చిన డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు ఏం సాధించారన్న ప్రశ్న పలువురు లేవనెత్తుతుండగా, తాజాగా 20 మంది డైరెక్టర్లు విమాన ప్రయాణం చేసి విదేశాలు తిరిగి రావాలన్న ఆలోచనకు రావడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

డ్రిప్‌కు బ్రేకులు



- జీఎస్టీ దెబ్బతో నిలిచిన సూక్ష్మసేద్య పథకం
- 18శాతం పన్నుతో అయోమయం
- కంపెనీలతోపాటు రైతులపైనా భారం
- లెక్కలు తేలక డ్రిప్ సామగ్రి పంపిణీ నిలిపివేత
- ఆందోళనలో రైతులు

(నల్లగొండ)

వస్తు సేవా పన్ను (జీఎస్టీ) వ్యవసాయ రంగంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపిస్తోంది. సూక్ష్మసేద్యం పథకం (డ్రిప్)పై జీఎస్టీ ప్రభావంతో డ్రిప్ సామగ్రి పంపిణీ నిలిచింది. జీఎస్టీ అమల్లోకి రావడానికి ముందే ఈ సమస్యను ఊహించిన కంపెనీలు డ్రిప్ సామగ్రి పంపిణీని నిలిపివేశాయి. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన మూడేళ్లకు ప్రభుత్వం సూక్ష్మసేద్యం పథకంపై దృష్టి సారించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ పథకం 2003 నుంచి అమలులో ఉంది. 2014 తర్వాత ఈ పథకం మూడేళ్లపాటు నిలిచిపోవడంతో కరువు కాటకాల్లో ఉన్న జిల్లా రైతులు ఉన్న కొద్దిపాటి నీటి వనరుల ఆధారంగా పంటలు సాగు చేసుకోలేకపోయారు. చివరికి మూడేళ్ల తర్వాత ప్రభుత్వం రూ.1000కోట్లతో ఈ పథకాన్ని పునరుద్ధరించింది. జిల్లాకు కేవలం రూ.22కోట్లు మాత్రమే మంజూరయ్యాయి. ఈ నిధులతో 2017-18 ఆర్థిక సంవత్సరంలో 3300 హెక్టార్లలో పథకాన్ని అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ మందకొడిగా సాగడం, అనేక సాకులు చెబుతూ వచ్చిన దరఖాస్తులను ఉద్యాన శాఖ అధికారులు తిరస్కరించారు. దీంతో రైతులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. 31 మండలాల నుంచి వేలాది దరఖాస్తులు రాగా, అర్హులైన వారిని కూడా సంబంధిత శాఖాధికారులు ఎంపిక చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంతలో జీఎస్టీ రూపంలో సూక్ష్మసేద్యం పథకానికి అవాంతరం ఏర్పడింది.

● 18 శాతం పన్నుతో రైతులపై ప్రభావం

నూతన వస్తు సేవా పన్ను డ్రిప్ కంపెనీలపై వేసినట్లు కనిపిస్తున్నా అది ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులపైనే పడనుంది. 18 శాతం పన్ను కట్టేందుకు కంపెనీలు సిద్ధంగా లేవు. జిల్లాలో పండ్ల తోటలు, పత్తి, కూరగాయలు సాగు చేసే రైతులకు డ్రిప్ పంపిణీ చేస్తున్న కంపెనీలు గతంలో వ్యాట్ ఆధారిత పన్ను చెల్లించేవి. రెండు శాతం పన్నుతో వ్యాపారాన్ని సాగించిన 13 కంపెనీలు కోట్లాది రూపాయలు ఆర్జించాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీతో పన్ను శాతం పెంచడంతో అవి ప్రస్తుతం మిన్నుకుండిపోయాయి. కనీసం సదరు కంపెనీలు ఇప్పటి వరకు ఆయా శాఖల కమిషనర్లతో గానీ, డైరెక్టర్లతో గానీ సంప్రదింపులు చేసిన దాఖలాలు లేవు. కేంద్ర ప్రభుత్వమే దిగిరావాలన్న విధంగా కంపెనీలు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక జీఎస్టీపై లెక్కలు తేలకపోవడంతో కంపెనీలు డ్రిప్ సామగ్రి పంపిణీ చేసేందుకు ముందుకు రావడం లేదు. 2017-18లో 3300 హెక్టార్లకు డ్రిప్ సామగ్రి పంపిణీ చేయాల్సి ఉండగా, జీఎస్టీ అమల్లోకి రాకముందు 210 హెక్టార్లకు పంపిణీ జరిగింది. అధికారుల పర్యవేక్షణ లోపం, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులకు మోక్షం కలిగించకపోవడంతో జీఎస్టీకి ముందే వచ్చిన దరఖాస్తుదారులకు డ్రిప్ పంపిణీ జరగలేదన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు లేకపోవడంతో ప్రస్తుతం చెరువులు, కుంటలు వెలవెలబోయి భూగర్భ జలాలు అడుగంటాయి. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల ఆధారంగా పత్తి, పండ్ల తోటలు, కూరగాయలు సాగు చేయాలనుకున్న రైతులకు జీఎస్టీ దెబ్బ పడింది. కంపెనీలు జీఎస్టీ పన్ను చెల్లించేందుకు ముందుకు వచ్చినా ఆ తర్వాత భారం రైతులపైనే పడే అవకాశాలు ఉన్నాయి. రైతులు వాటా ధనంగా అధికంగా డీడీలు కట్టాల్సి ఉంటుంది. మొత్తానికి జీఎస్టీ ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులపై పడినట్టయింది.

● ఉద్యాన శాఖ, కంపెనీల నిర్లక్ష్యంతో...

జీఎస్టీ అమల్లోకి వస్తుందని, వివిధ వ్యాపారాలపై భారం పడుతుందని ప్రచారం జరిగినా అంతకు ముందే మంజూరైన డ్రిప్ సామగ్రిని పంపిణీ చేయకుండా ఉద్యాన శాఖ, కంపెనీలు నిర్లక్ష్యం చేశాయి. ఫలితంగా జిల్లాలో వేలాది మంది రైతులు ఈ ఏడాది సకాలంలో డ్రిప్ పొందలేకపోయారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం రాయితీ ఉన్నందున వారిపై ఎలాంటి భారం ఉండకపోవడం ఊరట కలిగించే అంశం. బీసీలకు 90 శాతం రాయితీ, కేటగిరీతో సంబంధం లేకుండా సన్నా, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ, ఇతర కులాలకు చెందిన రైతులకు 80 శాతం రాయితీతో డ్రిప్ ఇస్తున్నారు. గతంలో డ్రిప్ పొందిన రైతులకు పది సంవత్సరాల వరకు మళ్లీ డ్రిప్ పొందే అవకాశాలు ఉండవు. కానీ, ప్రస్తుతం ఐదు సంవత్సరాలకే తిరిగి డ్రిప్ ఇస్తున్నారు. కాగా, అధికారులు, కంపెనీల నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది రైతులు సకాలంలో డ్రిప్ పొందలేకపోయారు. జీఎస్టీపై స్పష్టత వచ్చి డ్రిప్ పరికరాలు ఎప్పుడు వస్తాయో వేచి చూడాల్సిందే.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు)
(115.78 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 600 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 835 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 835 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 780.50 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 638.50 అడుగులు
ఇన్‌ఫ్లో : 405 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.71 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

మల్కాపురం టెక్స్‌టైల్ పార్కుకు మహర్దశ

ప్రభుత్వ ప్రకటనతో పారిశ్రామిక వేత్తల్లో చిగురిస్తున్న ఆశలు


మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో మూతపడ్డ యూనిట్

చౌటుప్పల్ రూరల్ : దండు మల్కాపురంలోని టెక్స్ టైల్ పార్కుకు మహర్దశ పట్టనుంది. టెక్స్‌టైల్ రంగానికి ప్రభుత్వం భారీగా రాయితీలు ప్రకటించడంతో ఆ రంగ పారిశ్రామిక వేత్తల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత కొంత కాలంగా ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడంతో టెక్స్ టైల్ రంగం దివాళా తీసింది. దండు మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో అనేక యూనిట్లు మూతపడ్డాయి. ప్రభుత్వ ఆదరణ లేక యూనిట్లు నెలకొల్పడానికి ఎవరూ ముందుకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ రంగానికి భారీగా రాయితీలు, సబ్సిడీలు ప్రకటించడంతో అనేక టెక్స్‌టైల్ పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ఐదేళ్లపాటు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఏడేళ్ల పాటు జీఎస్టీ నుంచి మినహాయింపు, విద్యుత్ టారిఫ్‌లో సబ్సిడీతో పాటు భారీ ప్రాజెక్టులకు విద్యుత్ టారిఫ్‌లో యూనిట్‌కు రూ.2లు రాయితీ ప్రకటించింది. పెట్టుబడి సబ్సిడీతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు భూమి ఖర్చులోనూ భారీగా రాయితీలను ఇచ్చింది. దీంతో కొత్త పరిశ్రమలతోపాటు పాత పరిశ్రమలను ఆధునికీకరించడానికి ప్రోత్సాహం అందించినట్లయింది. స్టాంప్ డ్యూటీ వంద శాతం మినహాయింపు, రవాణా లోనూ సబ్సిడీ ఇవ్వనుంది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు నీరు, విద్యుత్‌పై 50శాతం, గరిష్టంగా రూ.50వేలకు రాయితీ మూడేళ్ల పాటు వర్తింపజేస్తుంది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమల్లో కొత్త టెక్నాలజీని అమర్చేందుకు పెట్టుబడిలో 50శాతం సహాయం లేదా గరిష్టంగా రూ.10 లక్షలు ఇవ్వనుంది. డిజైన్ల తయారీ, మార్పుల కోసం వార్షిక వ్యయంలో 20శాతం లేదా గరిష్టంగా రూ.2లక్షల వరకు అందజేయనుంది. ఇలా అనేక రాయితీలు ప్రకటించడంతో టెక్స్‌టైల్ రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉందని పారిశ్రామికవేత్తలు భావిస్తున్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని చేనేత కార్మికులకు, యువతకు భారాగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వ ప్రకటనపై ప్రజలు, చేనేత కార్మికులు, పారిశ్రామికవేత్తలు, నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టెక్స్‌టైల్ పార్కు గురించి..

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులో 2002 లో అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.3 కోట్లతో 50 ఎకరాల్లో పార్కు నిర్మాణం చేపట్టింది. టెక్స్‌టైల్ పార్కులో 110 యూనిట్లను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించారు. ఆరు నెలల్లో యూనిట్ల నిర్మాణం చేపట్టాలన్నది నిబంధన. కానీ పార్కులో సరైన వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో యజమానులు నిర్మాణాలు చేపట్టలేదు. కొన్నేళ్లుగా యూనిట్ల నిర్మాణం చేపట్టకపోవడంతో పార్కు నిరుపయోగంగా మారింది. కొంత మంది యూనిట్లు నిర్మాణం చేపట్టినా కనీస సౌకర్యాలు లేకపోవడంతో అర్ధాంతరంగా మూసి వేశారు. మౌలిక వసతుల కోసం అప్పటి ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం రూ.5కోట్లు కేటాయించింది. ఆ నిధులతో పార్కులో బీటీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, మంచినీటి వసతి, వీధి లైట్ల సౌకర్యం కల్పించారు. అయినా యూనిట్ల నిర్మాణం జరగడం లేదు. పార్కులో 110 యూనిట్లకు ప్రస్తుతం 35 యూనిట్ల నిర్మాణం జరగగా కేవలం 20 యూనిట్లు మాత్రమే నడిచాయి. పారిశ్రామిక రంగానికి సరైన ప్రోత్సాహం లేకపోవడంతో అవి కూడా మూతపడ్డాయి. ప్రస్తుతం నాలుగు యూనిట్లు మాత్రమే నడుస్తున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన రాయితీలతో మళ్లీ టెక్స్‌టైల్ పార్కు యూనిట్ యజమానుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పాత, కొత్త యూనిట్లకు రాయితీలు వర్తింపజేస్తామని ప్రకటించడంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌కు సమీపంలో, జాతీయ రహదారిపై ఉండడంతో పార్కులో యూనిట్లు పెద్ద ఎత్తున నెలకొల్పే అవకాశం ఉంది.

ప్రభుత్వ ప్రకటనతో తరలిరానున్న పరిశ్రమలు



టెక్స్‌టైల్ రంగానికి ప్రభుత్వం భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించడంతో పార్కుకు పరిశ్రమలు తరలిరానున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రోత్సాహం లేక అనేక పరిశ్రమలు మూతబడ్డాయి. మంత్రి కేటీఆర్ చేనేతకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో టెక్స్‌టైల్ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీలు, రాయితీలతో పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారు. టెక్స్‌టైల్ రంగ పరిశ్రమల ఏర్పాటు ద్వారా చేనేత కార్మికులు, యువత, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

- పెద్దిటి బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ

జోరుగా దొంగ నోట్ల దందా..

- **అసలు నోట్లను పోలిన నకిలీ జిరాక్స్ నోట్లు..**
- **పెట్రోల్ బంకులు.. మద్యం దుకాణాలే టార్గెట్..**
- **మోసపోతున్న వీధి వ్యాపారులు.. సామాన్యులు**

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

నల్ల ధనం.. దొంగ నోట్ల చలామణి అరికట్టడానికి రిజర్వు బ్యాంకు పెద్దనోట్లను రద్దుచేసి.. కొత్తగా రూ.2వేలు, రూ.500 నోట్లను ముద్రించినప్పటికీ.. దొంగ నోట్ల చలామణి మాత్రం ఆగలేదు.. అసలు నోట్లను తలపించేలా కలర్ జిరాక్స్ నోట్లను అంటగడుతూ మోసాలకు పాల్పడుతున్నారు. పెద్ద పెద్ద దుకాణాలు, వ్యాపారులు వీటిని గుర్తించి తిప్పిపంపిస్తున్నప్పటికీ.. కొత్త నోట్లపై సరైన అవగాహన లేని వీధి వ్యాపారులు, సామాన్యులు ఈ నకిలీ నోట్ల బారినపడి మోసపోతున్న సంఘటనలు పెద్దఎత్తున వెలుగుచూస్తున్నాయి.

గిరాకీ ఎక్కువగా ఉండే దుకాణాలే టార్గెట్

గిరాకీ ఎక్కువగా ఉండే దుకాణాలు, వ్యాపార సంస్థలల్లో ఈ నకిలీ నోట్ల చలామణికి ప్రయత్నిస్తున్నట్టుగా తెలుస్తోంది. పెట్రోల్ బంక్‌లు, మద్యం దుకాణాలను మార్పిడిరాయుళ్లు టార్గెట్ చేస్తున్నారు. ఈ నకిలీ నోటును జిరాక్స్ నోటు అయినప్పటికీ.. పూర్తిగా అసలు నోటు మాదిరిగా ఉండటంతో ఎటువంటి అనుమానం రావడం లేదు. తీరా ఈ నోటను బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి వెళ్లినపుడు.. అక్కడి సిబ్బంది గుర్తించినపుడే మోసపోయామని తెలుసుకుంటున్నారు. దీంతో నకిలీ నోటుతో ఎందుకు గొడవ అని అక్కడే చింపివేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇటీవల పట్టణంలోని బ్యాంకుల్లో నకిలీ జిరాక్స్ నోట్ల తాకిడి ఎక్కువగా వస్తుండటంతో బ్యాంక్ సిబ్బంది కూడా కొత్త నోట్లను జాగ్రత్తగా పరీక్షించిన తర్వాతనే డిపాజిట్ చేసుకుంటున్నారు. దుకాణాల్లో



అసలు నోటుమాదిరిగానే ఉన్న జిరాక్స్ నకిలీ నోటు

కౌంటర్‌పై ఉన్నవాళ్లు.. జాగ్రత్తగా గమనించి.. ప్రశ్నిస్తే అక్కడి నుంచి జారుకుంటున్నారని ఓ మద్యం దుకాణం యజమాని తెలిపారు. భువనగిరి పట్టణంలోని మద్యం దుకాణానికి వారం రోజుల క్రితం ఒక వ్యక్తి రూ.2వేల కలర్ జిరాక్స్ నోటుతో మద్యం బాటిల్ ఖరీదు చేయడానికి వచ్చాడు. అయితే.. కౌంటర్‌పై గుమస్తా గుర్తించి ప్రశ్నించగా.. తమకు హైదరాబాద్‌లో పనిచేసే చోట జీతం కింద ఇచ్చాడని చెప్పి.. అక్కడి నుంచి జారుకున్నాడు.

మోసపోతున్న వీధి వ్యాపారులు.. సామాన్యులు..

పాతనోట్ల రద్దు తర్వాత రిజర్వు బ్యాంకు కొత్తగా ముద్రించిన నోట్ల పట్ల ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలతో పాటు వీధి వ్యాపారులు, సామన్య ప్రజలకు సరైన అవగాహన రాలేదు.. కొత్తగా వచ్చిన నోట్లపై సెక్యూరిటీ త్రెడ్స్‌ను గుర్తించలేకపోతున్నారు. దీంతో నకిలీనోట్ల చలామణి రాయుళ్లకు నోట్లమార్పిడి సులభంగా మారింది. దీంతో వీరు జనసమర్థం గల దుకాణాలతో పాటు సామాన్య వీధి వ్యాపారులను టార్గెట్ చేస్తున్నారు. ఈ నకిలీ నోట్లను కూడా నాణ్యమైన ఆధునిక కలర్ జిరాక్స్ మిషన్లను ఉపయోగించి.. అచ్చం అసలు నోట్ల మాదిరే ముద్రిస్తున్నారు. సిల్వర్ వాటర్ మార్క్ కూడా కలర్ జిరాక్స్‌లో వస్తుండటంతో చాలా నిశితంగా పరిశీలిస్తే తప్ప జిరాక్స్ నోటుగా గుర్తించలేకపోతున్నారు. దీంతో వీధి వ్యాపారుల వద్ద రూ. 300-400 విలువగల వస్తువులు కొనుగోలు చేసి.. నోట్లను మార్పిడి చేస్తున్నారు. భువనగిరి మండలం చీమల కొండూరులో కల్లుగీత కార్మికుడి వద్దకు వచ్చి.. ఒకడు రూ.400 కల్లును తాగాడు. అతడికి రూ.2వేల నోటు ఇవ్వడంతో.. రూ.1600 వాపసు చేశాడు. తీరా ఆ నోటును చిట్టీ కట్టడానికి వెళ్లగా చిట్టీ ఏజంటు గుర్తించడంతో మోసపోయానని తెలిసి లబోదిబో అంటున్నాడు. ఈ విధంగా చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుంటూ.. దొంగనోట్ల బారిన పడిన వారు భువనగిరి పట్టణంలో చాలా మంది ఉన్నారని తెలుస్తోంది. అయితే మరి కొంత మంది వ్యాపారులు తాము తీసుకున్నది నకిలీ నోటు అని గుర్తించినప్పటికీ.. దానిని బయటపెడితే నష్టపోతామని తెలిసి.. గుట్టుచప్పుడు కాకుండా.. యధావిధిగా ప్రైవేట్‌గా చలమణి చేస్తున్నారు. బ్యాంకుల లావాదేవీల కంటే.. నగదు లావాదేవీలు జరిపే వ్యాపారులు, కొనుగోలుదారులు, అమ్మకందారులు తమ వద్దకు వచ్చిన జిరాక్స్ నకిలీ నోట్లను మంచినోట్ల మధ్యన పెట్టి తాము నష్టపోకుండా జాగ్రత్త పడుతున్నారు.

నకిలీ నోట్ల ముఠా పనేనని అనుమానాలు?!


యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గడిచిన నెలరోజులుగా ఈ నకిలీ నోట్ల వ్యవహారం ఎక్కువగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. పట్టణంలోని బ్యాంకులు, చిట్ ఫండ్స్, మద్యం దుకాణాలు, మెడికల్ షాపుల్లో ఇటీవల కాలంలో నకిలీ నోట్లు ఎక్కువగా వెలుగుచూస్తున్నాయని అంటున్నారు. కలర్ జిరాక్స్ నకిలీ నోట్ల చలామణిని చేయడానికి ఒక ముఠానే ఈ ప్రాంతంలో రంగంలోకి దిగినట్టుగా భావిస్తున్నారు. ఈ నకిలీ నోట్లను చలామణి చేసే ముఠాపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి ఆట కట్టించాలని కోరుకుంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

హరిత యూనివర్సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్ కుమార్


మొక్క నాటుతున్న రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్

నల్లగొండ విద్య: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీని హరిత యూనివర్సిటీగా తీర్చి దిద్దటమే లక్ష్యమని ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్ అన్నారు. జిల్లా అటవీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక అన్నెపర్తిలోని ఎంజీయూలో సోమవారం ఏర్పాటు చేసిన హరిత హారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. గతంలోనే యూనివర్సిటీలో హరిత హారం కోసం అటవీ అభివృద్ధి సంస్థ, యూనివర్సిటీ అధికారులు, ఇతర అధికారుల సమక్షంలో 5 ఎకరాల స్థలంలో చెట్లు నాటేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అందులో భాగంగా సోమవారం 1200 మొక్కలను నాటినట్లు తెలిపారు. ఇందులో 200 నేరేడు, 250 ఉసిరి, 750 మామిడి చెట్లను నాటామన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శిరీష, ఫారెస్ట్ సబ్ డివిజనల్ అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఫక్వాడా కార్యక్రమం..

అన్నెపర్తిలోని ఎంజీయూ ప్రధాన క్యాంపస్‌లో స్వచ్ఛ ఫక్వాడా వారోత్సవాల్లో భాగంగా యూనివర్సిటీ పరిధిలోని 7 ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సో మవారం పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్, ప్రోగ్రామ్ అధికారులు జాన్‌పాల్, జయప్రకాష్ నారాయణ, రమేష్, నవీన్‌కుమార్, పునీత్, సుధారాణి, అంజిరెడ్డి, ఆకుల రవి, అల్వాల రవి, సుందర్, రత్నశ్రీ, అశ్వని, దీప్తి, మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రభుత్వ మహిళా, రాఘవేంద్ర, నీలగిరి డిగ్రీ కళాశాల, గురుకుల బాలికల జూనియర్ కళాశాల, సూర్యాపేటలోని త్రివేణి డిగ్రీ కళాశాలలతోపాటు ఎంజీయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

సిద్ధమైన గణనాథులు



వినాయకచవితి వచ్చిందంటే పట్టణాలు, పల్లెల్లో సందడే సందడి... నవరాత్రులు ప్రతి పల్లె, పట్టణంలో ఆధ్యాత్మిక భావన కనిపిస్తుంది. ఈ నవరాత్రులు పూజలు అందుకునే లంబోదరులను తయారుచేయాలంటే ఎంతో శ్రమతో కూడుకున్న పని.. విగ్రహాల తయారీకి ఎంతో ప్రతిభ అవసరం పట్టణాల్లోనే కాకుండా వివిధ పల్లెల్లో వినాయక విగ్రహాలు తయారు చేసే కళాకారులు నైపుణ్యం చూపాలి. "ప్లాస్టర్ ఆఫ్ పారిస్"తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి వాటిల్లే నష్టం కారణంగా చాలామంది వినాయక విగ్రహాల తయారీ దారులు ఈ ఏడాది మట్టి గణపతులు, ప్రకృతి సిద్ధ రంగుల వినియోగంపై దృష్టి సారించారు. లంబోదరుడి అమ్మకాలు ఈ ఏడాది అంతగా లేనట్లు తయారీదారులు చెబుతున్నారు. అయితే ఈ శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతుండడంతో పలుచోట్ల విగ్రహాల అమ్మకాల సందడి కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో యువ కళాకారులు తయారీలో వినూత్న రీతిని ప్రదర్శిస్తున్నారు. ఆ విశేషాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

● మిర్యాలగూడ టౌన్/భూదాన్‌పోచంపల్లి/రాజాపేట

- గణేష్ విగ్రహ తయారీలో మిర్యాలగూడ ప్రసిద్ధి
- వేల సంఖ్యలో విక్రయాలు
- రూ.10 కోట్ల విలువైన అనుబంధ వ్యాపారాలు
- పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జూలూరుకు చెందిన గోవర్ధన్ కృషి

మిర్యాలగూడ పట్టణంలో వినాయక విగ్రహ తయారీ ఒక పరిశ్రమగా మారింది. ఇక్కడ ప్రతీ సీజన్‌లో వినాయక విగ్రహాలను అధికసంఖ్యలో తయారు చేసి ఉమ్మడి జిల్లాతో పాటు ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు ప్రకాశం జిల్లాలకు పంపిణీ చేస్తారు. మూడు దశాబ్దాలుగా మిర్యాలగూడలో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. పట్టణ పరిధిలో 10కి పైగా తయారీ కేంద్రాలుండగా, సుమారు మూడువేల విగ్రహాలను వివిధ సైజుల్లో తయారు చేస్తారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలైతే 8నుంచి 10అడుగుల వరకూ తయారు చేసే వీలుండడంతోపాటు ఉత్సవ నిర్వాహకుల నుంచి అధిక డిమాండ్ వస్తుండడంతో వాటి తయారీ పెరిగింది. విగ్రహాల ఫినిషింగ్‌కోసం డల్ల మట్టిని వాడుతున్నారు. వినాయక విగ్రహ తయారీలో జిప్సమ్ వాడకం వల్ల అవి మట్టివిగ్రహాలంత త్వరగా నీటిలో కరగకపోయినప్పటికీ కొద్దిగా ఆలస్యమైనా ఈ విగ్రహాలు నీటిలో కలిసిపోతాయని కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు.

ఉపాధి అవకాశాలు

వినాయక చవితి సందర్భంగా విగ్రహ తయారీతో పాటు అనుబంధ వ్యాపారాలు జోరుగానే జరుగుతాయి. విగ్రహ తయారీలో ప్రధానంగా వినియోగించే రంగులు, కొబ్బరిపీచు, ఇనుప స్టాండ్లు, వెదురు బొంగులను వ్యాపారస్తులు స్థానికంగా కొనుగోలు చేస్తుంటారు. కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, బెల్లం, వడపప్పు, భాజా భజంత్రీలు, జెండాలు, కర్రలు, పత్రి, టెంట్ సామాగ్రి, అన్నదానాలు, లడ్డూ వేలంపాట, నిమజ్జన అలంకరణ తదితరాలకు వినియోగించే వస్తువుల విక్రయాలతో పట్టణంలో దాదాపు రెండు నెలల పాటు అనుబంధ వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ సీజన్‌లో జరిగే వ్యాపారం సుమారు రూ.10 కోట్లు ఉంటుందంటే అశ్చర్యపోనక్కరలేదు.

వృత్తి చేనేత.. ప్రవృత్తి విగ్రహాల తయారీ

చేనేత పవర్‌లూమ్ వృత్తులు రోజురోజుకూ ఆదరణ తగ్గుతుండడంతో ఇతర వృత్తుల్లోకి మారుతున్నారు. వృత్తి చేనేత అయినా శిల్పకళతో విగ్రహాలను తయారు చేస్తూ.. ఉపాధి పొందుతున్న శ్రీను యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపూర్ గ్రామానికి చెందిన వెంకట రామనర్సయ్య సరోజ దంపతుల కుమారుడు శ్రీను, తన 15వ ఏట తల్లిదండ్రులు చనిపోవడంతో చేనేత పవర్ లూమ్ వృత్తిని చేపట్టి జీవనో పాధి పొందుతున్నాడు. కానీ, చేనేత ఆదరణ తగ్గడంతో ఇతర వృత్తుల్లోకి మారుతున్నారు. దీంతో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల శిల్పకళా పరిశ్రమల్లో విగ్రహ తయారీ నేర్చుకున్నాడు. రోజుకు రూ.70వేతనంతో రెండేళ్ల పాటు నేర్చుకుని విగ్రహ తయారీ పరిశ్రమలో పని చేసి.. నాలుగేళ్ల క్రితం స్వగ్రామం రఘునాథపూర్‌లోనే ప్రకృతి సిద్ధమైన రంగులతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాడు. నాలుగు ఫీట్ల నుంచి మొదలుకుని 20ఫీట్ల వరకు విగ్రహాలను తయారు చేస్తున్నాడు. ఉపాధి కోసం యువకులు నానా తంటాలు పడుతుండగా స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్న శ్రీను అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.



మిర్యాలగూడ కేంద్రంగా...

మిర్యాలగూడ కేంద్రంగా తయారవుతున్న వినాయక విగ్రహాల్లో పెద్ద విగ్రహాలకు డిమాండ్ ఎక్కువ. ఉమ్మడి జిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని దర్శి, పిడుగురాళ్ల, కారంపూడి, సాగర్, మాచర్ల, దుర్గి, నర్సరావుపేట తదితర పట్టణాల నుంచి భక్తులు ఇక్కడకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. వినాయక మంటపాల నిర్వాహకులు కొద్దినెలల ముందుగానే ఆర్డరు ఇచ్చి తమకు నచ్చిన విధంగా వినాయక విగ్రహాలను తయారు చేయాలని ఆర్డర్లు ఇస్తున్నారు. ఇందులో ప్రధానంగా పార్వతీతనయ, కాణిపాకం, గజేంద్ర, శివబాలుడు, చిన్నికృష్ణుడు, పార్వతీశంకరుల, పడవ గణపతి, పూల చక్రం, హనుమంతునితో, రెండు శంఖులు, ఉయ్యాల గణపతి, సాయి గణపతి, ఇలా వందల సంఖ్యలో కోరిన రీతిలో విగ్రహాలు తయారవుతుంటాయి. ఒక్కో విగ్రహాన్ని బట్టి ఒక్కో ధర నిర్ణయిస్తారు. ఒక్క అడుగు సైజుతో మొదలుకొని 13అడుగుల ఎత్తు వరకు ఇక్కడి కేంద్రాల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. పట్టణంలో తయారు చేసిన విగ్రహాల ధరలు సుమారుగా రూ.5వేల నుంచి రూ.40వేల వరకు ఉన్నాయి.

'మట్టి గణపతి.. మన దళపతి'

యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన శాలివాహన (కుమ్మరి)గోవర్ధన్ డిగ్రీ వరకు చదువుకున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి కోసం కులవృత్తినే నమ్ముకున్నాడు. కానీ, సంప్రదాయ వస్తువుల తయారీతో పూటగడవకపోవడంతో అన్వేషణ మొదలుపెట్టాడు. వివిధ ప్రాంతాల్లో పర్యటించి.. మట్టితో తయారు చేసిన గృహ అలంకరణ వస్తువులు, విగ్రహాలను పరిశీలించాడు. వీటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో వీటి తయారీపై దృష్టిసారించి విజయం సాధించాడు. బొమ్మలు, అలంకరణ పాత్రలు, జామర్, రాజకీయ నాయకుల విగ్రహాలు, పులి, జింక, బాతు, నెమలి తదితర జంతువులు, పక్షుల కళాఖండాలు తయారు చేయడం నేర్చుకున్నాడు. వీటిని స్థానికంగా తయారుచేసి హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో విక్రయిస్తూ ఉపాధి పొందుతూ మరో 10మందికి ఉపాధి కల్పిస్తున్నాడు.



రాజాపేటలో అమ్మకాలకు సిద్ధంగా వినాయక విగ్రహాలు

గంగానది మట్టితో...



పోచంపల్లిలో విగ్రహాల తయారీ

ప్రస్తుతం గణేష్ మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరగడంతో డిమాండ్ కూడా ఉండటంతో విగ్రహాల తయారీ మొదలు పెట్టాడు. మట్టి విగ్రహాల తయారీకి గంగానది మట్టిని వినియోగిస్తున్నాడు. ఈ మట్టి చాలా మెత్తగా, జిగటగా ఉండి విగ్రహాల తయారీకి అను వుగా ఉంటుందని గోవర్ధన్ చెబుతున్నాడు. అంతేగాక ప్రకృతి సిద్ధమైన వాటర్ కలర్స్‌ను మాత్రమే వినియోగిస్తున్నట్లు చెప్పాడు.

సమాజ సేవలో..

పర్యావరణాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో గోవర్ధన్ ఎనిమిదేళ్ల క్రితమే 'ఆర్ట్ ఆఫ్ ఇండియన్ పోటరీ' అనే సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు పర్యావరణం, పచ్చదనంపై అవగాహన కల్పిస్తున్నాడు. ఈనెల 15న స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ నిచ్చారు.

ఆసక్తితో కళను నేర్చుకున్నా...



వృత్తి చేనేత అయినప్పటికీ సవృత్తిగా వినాయక విగ్రహ తయారీ నేర్చుకున్నాను. సహజ సిద్ధమైన రంగులతో తయారు చేస్తున్నాను. బ్యాంకులు రుణాలు అందిస్తే మరిన్ని విగ్రహాలు తయారు చేస్తూ.. మరికొంత మందికి ఉపాధి కల్పిస్తాను.

- కాజీపేట శ్రీను, రఘునాథపూర్

పర్యావరణాన్ని రక్షించుకుందాం



పర్యావరణ పరిరక్షణకోసం మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. అంతేగాక కనుమరుగవుతున్న శాలివాహన (కుమ్మరి) వృత్తిని పరిరక్షించాలంటే మట్టితోనే వినూత్నమైన కళాకృతుల్ని తయారు చేయాలని సంకల్పించి 'ఆర్ట్ ఆఫ్ ఇండియన్ పోటరీ' సంస్థను స్థాపించాను. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీ వద్ద విక్రయశాలను ఏర్పాటు చేశాను.

- గుండాల గోవర్ధన్, భూదాన్‌పోచంపల్లి

తగ్గుతున్న విక్రయాలు

పెరుగుతున్న ధరలతో విగ్రహాల తయారీ లాభదాయకంగా లేదు, ధరలు పెంచి విక్రయించాలంటే భక్తులు అసంతృప్తికి లోనవుతుతారు.

- తారారామ్, తయారీ దారుడు, మిర్యాలగూడ

వాహ్.. కొండ చెలిమ

కాలం మారింది.. వర్షాభావ పరిస్థితులతో కృష్ణా జలాలు కలుషితంగా వస్తుండటంతో పట్టణ ప్రజలు తప్పని పరిస్థితుల్లో ప్యూరిఫైడ్ నీటిని కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. జిల్లాకేంద్రంలోని కొండచెలిమ బావి నీరు కొబ్బరినీటిలా ఉండటంతో ఈ నీటినే తాగుతున్నారు. ఫలితంగా ఆరోగ్యంగా ఉండటంతోపాటు మున్ముందు కూడా ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. ఈ బావి నీటి రుచి పట్టణం మొత్తం తెలియడంతో నిత్యం బావి వద్ద బారులు తీరుతున్నారు.

(రామగిరి)

నల్లగొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీలోని బ్రహ్మంగారి గుట్టకు అత్యంత సమీపంలో ఈ బావి ఉంది. కొండల మధ్య ఉన్నందున కొండ చెలిమబావిగా పిలుస్తారు. ఈ బావి రా ళ్లగుట్టకు సమీపంలో ఉండటం.. గుట్ట పైభాగం నుంచి సొరంగం ద్వారా ఈ బావిలోకి నీరు ఊటగా వస్తాయని స్థానికులు చెబుతున్నారు. రాళ్ల మధ్య ఊరుతున్న నీరు స్వచ్ఛంగా ఉంటాయని, వాటిని తాగిన వారికి ఎలాంటి రోగాలు దరిచేరవని చెబుతున్నారు.

బావికి సమీపంలో బ్రహ్మంగారి గుట్ట ఉందని, ఆ గుట్టపై అత్యంత పవిత్రమైన కోనేరు పక్కనే ఓ బావి ఉందని, ఆ కోనేరు నీరే ఈ కొండ చెలిమ బావిలోకి వస్తాయని చెబుతున్నారు. ఈ కొండ చెలిమ బావికి 200 ఏళ్ల చరిత్ర ఉంటుందని చెబుతున్నారు.

బావి నీటికి పెరుగుతున్న ఆదరణ

ప్యూరిఫైడ్ వాటర్‌ను తలదన్నేలా కొండచెలిమ ఈ బావి నీరు ఉండడంతో మహిళలు, పురుషులు పెద్దసంఖ్యలో బిందెలు బొక్కెన తీసుకుని నీటిని తోడుకెళ్తున్నారు. వేసవి కాలంలో వందల ఫీట్ల లోతులో ఉంటున్న బావులు సైతం ఎండిపోతున్న తరుణంలో ఈ కొండ చెలిమ బావి ఎండిపోయిన సందర్భాలు లేకపోవడం గమనార్హం.

ఈ నీటిని తాగితే కిడ్నీల్లో రాళ్లు మాయం

పాతబస్తీ వాసులతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన వారు కూడా ఈ నీటిని తాగుతారు. గుట్టల మధ్య ఉన్న ఈ బావిలో నీరు కొబ్బరినీటిలా రుచిగా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. ఎలాంటి కెమికల్‌తో తయారు కాకుండా ప్రకృతి సిద్ధంగా లభించే ఈ నీటిని తాగితే కిడ్నీలోని రాళ్లు సైతం కరిగిపోతాయని స్థానికులు చెబుతున్నారు. అలవాటు లేకుండా మొదటగా సేవించిన వారికి వరుసగా మూడు రోజులు జలుబు చేసినప్పటికీ నాలుగో రోజు నుంచి దానంతట అదే అలవాటవుతుందని చెబుతున్నారు. బీపీ, షుగర్, కీళ్లనొప్పులు వంటి వాటి నుంచి ఉపశమనం లభిస్తుందని పలువురు అభి ప్రాయపడుతున్నారు.

- ఆ చెలిమ బావి నీరు.. ఆరోగ్యానికి భలే మేలు
- కొబ్బరి నీటిని తలపించేలా బావి నీరు
- ఈ నీళ్లను తాగితే కిడ్నీల్లో రాళ్లు సైతం మాయం
- బావి నీటితో ఉపాధి పొందుతున్న యువత
- దూర ప్రాంతాలకు సైతం తీసుకెళ్తున్న నీళ్లు
- శిథిలావస్థకు చేరుతున్న పురాతన బావి
- బావిని పునర్నిర్మించాలంటూ స్థానికుల వేడుకోలు

శిథిలావస్థకు చేరిన బావి

పట్టణ ప్రజలకు అన్ని సీజన్లలో మంచి నీరు అందించే ఈ బావి ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. బావి చుట్టూ వేసిన గచ్చు పగిలింది. బావి చుట్టు కంప చెట్లు ఏపుగా పెరిగడంతో కొంత అసౌకర్యంగా నెలకొంది. అంతేగాకుండా ఈ బావికి వచ్చేందుకు సరైన దారి లేకపోవడం కొంత ఇబ్బందిగా మారింది.

పలువురికి ఉపాధి

ఇదిలా ఉండగా కొంతమంది ఈ బావినీ టిని విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. యువ కులు వేకువజామునే సైకిళ్లపై వచ్చి బావి నీటిని క్యాన్ల ద్వారా పట్టణంలోని వీటీకాలనీ, రాఘవేంద్ర కాలనీ, శ్రీనగర్‌కాలనీ, అలివేలు మంగాపురం, డీవీకే రోడ్డు కాలనీల్లో తిరుగుతూ క్యాన్‌కు రూ.10నుంచి రూ.15 వరకు విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు.









బావి నీటిని తోడుకెళ్తున్న స్థానికులు

పండుగల భాద్రపదం

- ఈ మాసంలో దానధర్మాలు చేస్తే ఎంతో పుణ్యం
- నేటి నుంచి భాద్రపద మాసం ప్రారంభం
- నియమ నిష్ఠలతో పూజిస్తే సకల సంతోషాలు

చంద్రమానం రీత్యా చంద్రుడు పౌర్ణమినాడు పూర్వాభాద్ర లేదా ఉత్తరబాద్ర నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసాన్ని భాద్రపద మాసం అంటారు. ఈ మాసంలో ఎన్నో పండుగలు కూడా వస్తాయి. అందుకే దీనిని పండుగల మాసంగా పిలుస్తారు. ఈ మాసంలో ఒంటి పూట భోజనం చేస్తే ధన సంవృద్ధి ఆరోగ్యం ప్రాప్తిస్తాయని నమ్మకం. ఉప్పు, బెల్లం దానాలు చేయడం వల్ల కూడా ఈ మాసంలో విశేష ఫలితానిస్తాయి. కొన్ని ప్రాంతాల్లో స్త్రీలు భాద్రపద శుక్ల తదియ నాడు హరితాళిక వ్రతం చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు తొలిగి అష్టైశ్వర్యాలు కలుగుతాయని పురోహితులు చెబుతున్నారు. ఈ మాసంలో వచ్చే పండుగలు తెలుసుకుందాం..

● నాగార్జునసాగర్



వినాయక చవితి

భాద్రపద శుద్ధచవితి రోజున ఆది దేవుడైన వినాయకుడి ఆవిర్భావం జరిగింది. ఈ రోజున గణపతి పూజ చేసి ఉపవాసం ఉంటే విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ఈ పండుగ ఆదివారం లేదా మంగళవారం వస్తే మరితం విశేషాన్ని సంతరించుకుంటుంది.

ఋషి పంచమి

భాద్రపద శుద్ధ పంచమి నాడు ఋషి పంచమి పండుగను జరుపుకుంటారు. ఇది కేవలం ఆడ వారు మాత్రమే చేస్తారని ప్రాయోశ్చితాత్మకమైన ఈ వ్రతం చేయడం వల్ల స్త్రీలు ఋతుశ్రావ సమయంలో చేసిన పాపాలు తొలగి పుణ్యఫలితం లభిస్తుందని భవిష్య పురాణం చెబుతుంది. ఈ వ్రతంలో ముఖ్యంగా ఆచారించాల్సింది బ్రాహ్మణుడికి అరటి పండ్లు, నెయ్యి పంచదార దక్షిణగా ఇవ్వాలి. ఒంటిపూట భోజనం చేయాలి. అంతేకాకుండా ఆ భోజనం ధాన్యం, పాలు, పెరుగు, ఉప్పు, పంచదారతో చేసినవి కాకుండా ఉండాలి.

బౌద్ధ జయంతి

బౌద్ధ జయంతిని కూడా భాద్రపద మాసంలో పంచమి రోజునే జరుపుకుంటారు. బుద్ధుడి బోధనలు మానవుడి ధర్మ బద్ధమైన పవిత్రమైన జీవనానికి వెలుగుబాట వేశాయి. ప్రపంచంలోని ధర్మ మత స్థాపనకు బుద్ధుడు అత్యున్నత స్థానం వహించాడన్న విషయంలో ఏ మాత్రం బేధాభిప్రాయాలు లేవు.



సూర్యషష్టి



భాద్రపద శుద్ధ షష్టి-సూర్య షష్టిసప్తమి కలిసిన షష్టి సూర్యుడికి అత్యంత ప్రీతి కరం. ఈ రోజు సూర్యుడ్ని ఆవుపాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రంతో ప్రసనం చేస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలం కంటే ఎక్కువ ఫలితం కలుగుతుందని శాస్త్రం చెబుతుంది.

కేదారి వ్రతం

కేదారి వ్రతాన్నే దశావాతార వ్రతం, పరివర్తన ఏకాదశి అని కూడా పిలుస్తారు. భాద్రపద శుద్ధ అష్టమి నాడు కేధారి వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని సాంప్రదాయబద్ధంగా ఆచరిస్తారు. భాద్రపద శుద్ధ దశిమి నాడు ఈ వ్రతాన్ని ఆచరించడం, దేవ, రుషి ఇతరులకు తర్పణం చేయబడిన ముఖ్యమైన విధులు. భాద్రపద శుద్ధ ఏకాదశినే పద్మ పరివర్తన ఏకాదశి అని అంటారు. తొలి ఏకాదశి రోజున పాల సముద్రంలో శేషతల్పంపై శయనించిన మహావిష్ణువు ఈ ఏకాదశి రోజున పక్కకు పొర్లి పరివర్తనం చెందుతాడు. అందుకు దీనిని పరివతర్తన ఏకాదశి అంటారు. ఈ వ్రతాన్ని ఆచరిస్తే కరువు, కాటాకాలు తొలగిపోతాయి. సంధ్య సమయంలో పూజిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

వామన జయంతి

భాద్రపద శుద్ధ ద్వాదశిని వామన జయంతిగా జరుపుకుంటారు. ఈ రోజున వామనుడ్ని ఆరా ధిస్తే అన్ని విషయాల్లో విజయం లభిస్తుంది. ముఖ్యంగా ఈ రోజున బ్రాహ్మణులకు పెరుగు దానం చేస్తే మంచి ఫలితాన్ని పోంద వచ్చు.

అనంత పద్మనాభ చతుర్దశి

భాద్రపద మాసంలో శుద్ధ చతుర్దశి రోజున అనంత పద్మనాభ చతుర్దశి అంటారు. శేషతలపు సాయిగా నాభి కమలంతో శ్రీమహిలక్ష్మి సమేతుడైన మహావిష్ణువును పూజించి.. వ్రతం ఆచరిస్తే ఐశ్వర్యం కలుగుతుంది.

ఉమామహేశ్వర వ్రతం

భాద్రపద పూర్ణిమ రోజున ఉమామహేశ్వర వ్రతం జరుపుకుంటారు. భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరిస్తే సుఖశాంతులతోపాటు అష్ట ఐశ్వరాలు ప్రాప్తిస్తాయి.

మహాలయ పక్షం

భాద్రపద పూర్ణిమతో మహాలయ పక్షం ఆరంభమవుతుంది. అమావాస్య వరకు ఈ కాలాన్ని పితృపక్షం అని అంటారు. మృతులైన పితృలు, పూర్వీకులకు తప్పనిసరిగా తర్పనలు ఇవ్వాలి. శార్ధాన్ని యధావిధిగా ఈ దినాల్లో చేయాలి.

ఉండ్రాళ్ల తద్దె

భాద్రపద బహుళ తదియని ఉండ్రాళ్ల తద్దెగా చెప్పబడుతుంది. ఇది స్త్రీలు చేసుకునే పండుగ ముఖ్యంగా కన్నెలు గౌరీదేవిని పూజించి ఉండ్రాళ్లను నివేదిస్తే మంచి భర్త వస్తాడని శాస్త్ర చెబుతుంది. స్త్రీలకు ఐదోతనం వృద్ధి చెందుతుంది.

India's largest trade partner?

Current Affairs & GK

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh

A. Ravi Prakash Reddy
Senior Faculty



5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్ల మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
   ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
   సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
   ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
   సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
   ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
   ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
   ఎ) ఎసి వలయం
   బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
   సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
   ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
   సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
   ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
   ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
   సి) 36×10^{6} J డి) 36×10^{3} J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
   ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
    ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
    ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
    ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
    బి) మాక్స్‌వెల్ నిబంధన
    సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
    డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
    ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
    సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
    ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
    సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. ఫాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
    ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
    బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
    సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
    డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
    ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
    బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
    సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
    డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
    ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
    ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
    సి) వాటి వేగాలు తగ్గుతాయి
    డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
    ఎ) తగ్గుతుంది బి) స్థిరం
    సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
    ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
    సి) మల్టిమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
    ఎ) $B = u_0 H$
    బి) $B = u_0 (H + I)$
    సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
    ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
    సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
    ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
    ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
    సి) పేలిపోతుంది
    డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
    ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
    బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
    సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
    డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
    ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
    సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
    ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
    సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం ------
    ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు -------
    ఎ) $10^{2}\ \Omega$ బి) $10^{4}\ \Omega$ సి) $10^{5}\ \Omega$ డి) $10^{6}\ \Omega$
30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
    ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
    సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
    ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
    ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
    సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
    ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
    సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
    ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
    సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
    ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
    ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
    సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
    ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
    సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
    ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
    సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
    ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
    సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
    ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
    సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
    ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
    సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
    ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
    సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
    ఎ) $p = vi$ బి) $p = v^2/R$
    సి) $p = i^2 R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
    ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
    ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
    సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
    ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
    సి) $Q = m/st$ డి) $Q = ms$
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
    ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
    సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
    ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
    డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
    ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
    సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
    ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
    బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
    సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
    డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 198

విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్

అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి

వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.1000

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

చిరునామా: Director of Medical Education, AP, Vijayawada

వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు

కోర్సు ఫీజు: రూ.18,000

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్

అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.

ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.

క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు

క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26

యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్

అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

వెబ్‌సైట్: www.iitbmonash.org

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ క్యాస్కెడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.
అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు నింపండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ప్రేమికుడే సైనికుడయితే
జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
షా ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinepolis 11.10,1.50,4.30,7.15,10.25
Cinepolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinepolis 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
ఆరాదన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

మునుగోడు : సమయపాలన పాటించని అధికారుల తీరుపై పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ మేడి నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సభలో పలువురు సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఏకరవు పెట్టి అధికారుల తీరును ఎండకట్టారు. వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని ఎంపీటీసీ జిట్టగోని యాదగిరి సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు ఇప్పటికి 200మంది రైతులకు అందకపోవడం ఆ శాఖఅధికారుల నిర్లక్ష్యమంటూ జడ్పీటీసీ జాజుల అంజయ్య, కచ్చలపురం సర్పంచ్ గురిజె రామచంద్రంలు ఏఈవోను నిలదీశారు. దీనికి ఏవో సీహెచ్‌పద్మ సమాధానంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్లినప్పుడు సమాచారాన్ని నోటీస్ బోర్డులో నమోదు చేసి వెళ్లాలని సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని వెల్మకన్నె, చలిమెడ గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, సమస్యను పట్టించుకోకుండా పులిపులుపుల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగోరిగూడెం నుంచి ఓ ఉపాధ్యాయుడిని మునుగోడు ప్రాథమిక పాఠశాలకు పంపడం ఏమిటని ఇన్‌చార్జీ ఎంఈవో కె.నర్సింహాను ప్రశ్నించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం మెను ప్రకారం అందించడం లేదన్నారు. తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు ఆరుబయటకు వెళ్లడమేమిటని మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీఅన్వర్ ఎంఈవోను ప్రశ్నించారు. మండలంలో 21గ్రామాలు ఉండగా కేవలం మూడు గ్రామాల్లో గొర్రెల యూనిట్‌లను అందించడంపై పలువురు సభ్యులు పశువైద్యాధికారిని ప్రశ్నించారు. ఆహారభద్రత కార్డుల జాబితాలో బాధితుల పేర్లు గల్లంతవుతున్నాయని, నెలల తరబడి సమస్యను పట్టించుకోకపోవడంతో బాధిత లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కచ్చలపురం సర్పంచ్ గురిజె రామచంద్రం తహసీల్దార్ హెచ్.ప్రమీల దృష్టికి తీసుకెళ్లారు. మండల సభకు హాజరవుతున్న అధికారులు తమశాఖకు సంబంధించిన నివేదికలను సభ్యులకు ఇవ్వకపోవడంపై పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నివేదికలు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధశాఖ అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాటం : టీయూడబ్ల్యూజే

పెద్దఅడిశర్లపల్లి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తున్నామని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పీఏపల్లి మండలం అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద సోమవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఇండియన్ జర్నలిస్టు యూనియన్) సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పీఏపల్లిలో జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. నాన్ అక్రిడిజేషన్ కింద జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇచ్చే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మధుసుదన్, సహాయకార్యదర్శులు శ్రీనివాస్, గనపురం శంకర్, పీఏపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం మండల జర్నలిస్టుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. పీఏపల్లి మండల అధ్యక్షుడిగా మద్దిమడుగు సదానందం, ఉపాధ్యక్షుడిగా శివనాగరాజు, ప్రధానకార్యదర్శిగా ధర్మాపురం శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా మంద నాగరాజు, కోశాధికారిగా మద్దిమడుగు అచ్యుత్‌కుమార్, కార్యవర్గ సభ్యుడుగా కంభాలపల్లి చిరంజీవి, ఎర్ర యాదగిరి, గణపతి ఎన్నికయ్యారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ బాలగంగిరెడ్డి

చింతపల్లి : గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నాంపల్లి సీఐ ఎ.బాలగంగిరెడ్డి మండపాల నిర్వాహకులను కోరారు. సోమవారం మండలంలోని వీటీనగర్, చింతపల్లి మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని, రాత్రి సమయాల్లో ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా ఉండాలని, విగ్రహాల ఊరేగింపుపై నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని వీటీనగర్ రిజర్వాయర్ వద్ద పోలీస్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్టు సీఐ తెలిపారు. సమావేశంలో దేవరకొండ పంచాయతీరాజ్ డీఈ ఖాజన్‌గౌడ్, ఎస్ఐ ఎం.నాగభూషన్‌రావు, ఏఎస్ఐ ఎండీ జహంగీర్, సర్పంచ్‌లు కె.విజయ, నట్వ అంజనమ్మ, ఎంపీటీసీలు సీహెచ్ జగదాంబ, కాసారపు శ్వేత, ఎలిమినేటి అలివేలు పాల్గొన్నారు.

కించపరుస్తూ పోస్ట్ చేస్తే చట్టరీత్యా చర్యలు

దేవరకొండ టౌన్ : ఇతర కులాల, మతస్తులను సోషల్ మీడియాలో కించపరుస్తు పోస్టులు చేస్తే చట్టరీత్యా చర్యలు చేపడుతామని సీఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం గణేష్ పండగలలో భాగంగా నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. విగ్రహాలను నెలకోల్పేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని కోరారు. మండపాల విద్యుత్ కనెక్షన్ కోసం రూ.500ల చాలన్ చెల్లించాలన్నారు. చాలన్ చెల్లించిన అనంతరం విద్యుత్ అధికారులు మండపానికి కనెక్షన్ ఇస్తారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విగ్రహాల నిర్వాహకులు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న పోలీసులు

రౌడీ షీటర్స్ బైండోవర్.. గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా దేవరకొండ సీఐ ఎంజీఎస్ రామకృష్ణ 11 మంది రౌడీషీటర్స్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. నలుగురు డీజే నిర్వాహకులను కూడా ముందస్తుగా బైండోవర్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చట్టరీత్యా చర్యలకు పాల్పడుతామని, గణేష్ నవరాత్రులకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

అవార్డు రావడంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ కార్యాలయంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని జిల్లాలలో ఆరోగ్యలక్ష్మి అవార్డు మన జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు లభించినందుకు జిల్లా పీడీ పుష్పలత ఆదేశాల మేరకు ఈ సంబరాలు జరుపుకుంటున్నామని కొండమల్లేపల్లి సీడీపీవో సక్కుబాయి అన్నారు. అంగన్‌వాడీ టీచర్‌లకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస, ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మంజూల, ఫరీదా, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, శోభ, జ్యోతి, మానిక్యమ్మ, భారతి, మేరి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం

అంగన్‌వాడీ వర్కర్ల పనితనాన్ని గుర్తించి అంగన్‌వాడీ వర్కర్ల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం దేవరకొండ డివిజన్ ప్రధానకార్యదర్శి మురళీకృష్ణ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ సమావేశంలో టీఆర్ఎస్‌కేవీ డివిజన్ అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో అంగన్‌వాడీ వర్కర్లు చాలీచాలనీ వేతనాలతో బాధపడేవారని, కేసీఆర్ అంగన్‌వాడీ వర్కర్లను గుర్తించి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. అనంతరం జిల్లా కమిటి నాయకురాలు జూలకంటి మల్లేశ్వరి సమక్షంలో నూతన కమిటి ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా భారతినాయక్, ప్రధానకార్యదర్శిగా పరిపూర్ణ, ఉపాధ్యక్షులుగా విజయ, సహాయకార్యదర్శులుగా అనురాధతోపాటు 8మంది కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సక్కుబాయి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీమాస్ నాయకులు

ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

చింతపల్లి : నల్లగొండలో ఈనెల 23న నిర్వహించనున్న టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంభాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో టీమాస్ ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి ఉడుగుండ్ల రాములు, సర్దార్, పోలే యాదయ్య, పెద్దయ్య, సైదయ్య పాల్గొన్నారు.

తప్పుడు నమోదులను నివారించాలి

చందంపేట : చందంపేట, నేరెడుగొమ్ము మండలాలలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల తప్పుడు నమోదును నివారించాలని మండలవిద్యాధికారి ఈ.సామ్యనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఉమ్మడి మండలాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎల్‌డీపీ ఆర్.బాలునాయక్, ఎంఐఎస్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

జనార్దన్‌కు అవార్డు రావడంపై హర్షం

దేవరకొండ టౌన్ : మర్రిగూడ మండలం శివన్నగూడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న కుక్కముడి జనార్ధన్‌కు జాతీయస్థాయి అవార్డు రావడంపై దేవగిరి అకాడమీ అధ్యక్షుడు పొట్ట ముత్యాలు సోమవారం ఒకప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. అంకితభావం, నిరంతరకృషి, వృత్తే దైవంగా భావించి విద్యర్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జనార్ధన్‌కు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందడం అభినందనీయమని పేర్కొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

మునుగోడు: మునుగోడులోని తపాలా కార్యాలయం ఉద్యోగులు తమ నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. 6వ రోజైన సోమవారం తపాలా ఉద్యోగులు తమ ఆందోళనలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సీహెచ్ రవీందర్, ఎం.శ్రీనివాస్, లక్ష్మినారాయణ, యాదయ్య, అంజయ్య, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, అరుణ, సౌజన్య, దుర్గాభవానీ, తాజుద్దీన్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు

దేవరకొండ టౌన్ : దేవరకొండ పరిధిలోని చందంపేట, నేరెడుగొమ్ము మండలాలలో నాటుసారా విక్రయిస్తున్న వారిపై సోమవారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మండలాలలోని వివిధ గ్రామాల్లో దాడులు నిర్వహించి ఆరు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. మెగావత్ గమ్మాపై కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐలు వెంకటేశ్వర్లు, యాదయ్య, రాజ్యలక్ష్మీ, ఎస్ఐలు పరమేశ్వర్‌గౌడ్, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లి మండలంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హోమంతాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల జర్పుల తండాలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. జర్పుల తండాకు చెందిన జర్పుల రవి వద్ద ఉన్న రెండు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడంతోపాటు 200ల లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేశారు. రవిని అరెస్ట్ చేసి దేవరకొండ కోర్టుకు రిమాండ్ చేసినట్లు నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ సీఐ కె.మాధవయ్య తెలిపారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ భరత్‌భూషన్, ఎస్ఐ.మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా యూసుఫ్‌పాష



మునుగోడు రూరల్: పీఆర్‌టీయూ మునుగోడు మండలశాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నల్లగొండలోని పీఆర్‌టీయూ భవనంలో పీఆర్‌టీయూ మునుగోడు మండల సర్వసభ్య సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా రెండోసారి సయ్యద్ యూసుఫ్ పాష ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌గౌడ్, గౌరవ అధ్యక్షునిగా నాగం అశోక్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షునిగా వి.రాంరెడ్డి, రాంభూపాల్, ఉపాధ్యక్షులుగా నాగం అనిల్‌రెడ్డి, పి.కరుణాకర్, వై.సునీత, ఎ.సరిత, కార్యదర్శులుగా పి.రవీందర్‌రెడ్డి, ఎ.జితేందర్‌రెడ్డి, విజయ నిర్మల, సిహెచ్‌పుష్పమాల, కాంప్లెక్స్ ప్రతినిధులు వి.రాధాకుమారి, వి.నర్సింహా, పి.యాదయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సుంకరి భిక్షంగౌడ్, ప్రధాన కార్యదర్శి కె.నర్సింహారెడ్డి, గౌరవఅధ్యక్షులు లచ్చిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంఈవో కూకుట్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూ పంపిణీ పథకానికి సహకరించాలి: కత్తుల వెంకన్న

కట్టంగూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళితులకు భూ పంపిణీ పథకం పూర్తి స్థాయిలో అమలయ్యేలా కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించాలని మండల ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు కత్తుల వెంకన్న సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కె.రాములుకు వినతి పత్రం ఇచ్చారు. ఇందిరా ఆవాస్ పథకం ద్వారా నల్లగొండ జిల్లాకు అధికంగా ఇళ్లు మంజూరు చేయించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలను కఠినతరం చేసి బాధితులకు పరిహారం పెంచాలన్నారు. దళితులకు సబ్సిడీ శాతాన్ని పెంచాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ అయోధ్య

'విగ్రహాల ప్రతిష్ఠకు అనుమతి తీసుకోవాలి'

శాలిగౌరారం: వినాయక నవరాత్రుల సందర్భంగా గ్రామాల్లో ప్రతిష్ఠించే విగ్రహాలకు విధిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని శాలిగౌరారం ఎస్ఐ శ్రీరాముల అయోధ్య కోరారు. సోమవారం శాలిగౌరారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. నవరాత్రుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాలలు, చర్చీలు, మసీదుల వద్ద విగ్రహాలు ప్రతిష్ఠించవద్దన్నారు. రాత్రి 10 గంటల వరకే మైకులకు అనుమతి ఉంటుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో గంజి హరీష్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ కట్ట సంజీవ, సింగిల్‌విండో చైర్మన్ రంగారెడ్డి, పలు పార్టీల నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, చాడ సురేష్‌రెడ్డి, మారోజు చంద్రమౌళి, సిర్పంగి రాములు, అన్నెబోయిన సుధాకర్, బండారు మల్లయ్య, ఎంపీటీసీలు మాగి అండాలు, గుజలాల్ రమణ, కోక యాదయ్య, సర్పంచులు ననుబోతు అంజయ్య, సామ చంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

●అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు

కట్టంగూరు: తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని తహసీల్దార్ వెంకటేశం అన్నారు. కట్టంగూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు, సంఘబంధం సభ్యులకు జరిగిన సమావేశంలో ఆయన తెలిపారు. గ్రామాల్లో సర్వే చేసి నివేదికలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోనె మోహన్‌రావు, ఏపీఎం వినోద పాల్గొన్నారు.

●నల్లగొండలో టీమాస్ ఫోరం మహాసభ రేపు

శాలిగౌరారం: నల్లగొండలో ఈనెల 23న నిర్వహించే టీమాస్ ఫోరం మహాసభను విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు మామిడి రమేష్, తీగల వెంకన్న కోరారు. సోమవారం శాలిగౌరారంలో విలేకరులతో మాట్లాడారు. అన్ని పార్టీలు సమైక్యంగా ఏర్పాటు చేసిన ఈసభను విజయవంతం చేయాలని కోరారు.

రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవం నేడు

నకిరేకల్: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ గ్రామంలో రాజా బహదూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ క్యాంపస్, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను సీఎం కేసీఆర్ మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం నాయకుడు కందాళ పాపిరెడ్డి తెలిపారు. నకిరేకల్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి హాస్టల్ నిర్మాణానికి బుద్వేల్‌లో 10 ఎకరాల స్థలంతో పాటు రూ.10 కోట్లు నిధులు కేటాయించడంపై సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎం. చెన్నకృష్ణారెడ్డి, బి. రాంరెడ్డి, ఎర్ర శంభులింగారెడ్డి, ఎన్. కృష్ణారెడ్డి, వై. లింగారెడ్డి, పి. నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని ఒకే గొడుగు కిందకు తేవాలి'

నార్కట్‌పల్లి: విద్యారంగాన్ని ఒకే యాజమాన్యం కిందకు తేవాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు.కార్యక్రమంలో అశోక్‌కుమార్, శ్రవణ్‌కుమార్, టి.వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, వీరయ్యలు పాల్గొన్నారు

శాలిగౌరారం ప్రాజెక్టును పరిశీలించిన తహసీల్దార్

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టును తహసీల్దార్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, నీటి సంఘం మాజీ చైర్మన్ చామల యాదగిరిరెడ్డి సోమవారం పరిశీలించారు. ప్రాజెక్టులో 20.5 అడుగులకు నీటిమట్టం పెరగడంతో కుడివైపున పోస్తున్న అలుగును పరిశీలించారు. అలుగుకు పైప్‌లైన్ అడ్డంగా ఉన్నందున దాన్ని తొలగించి పక్కకు వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ కట్ట, తూములను పరిశీలించారు.

కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్

చిట్యాల: చిట్యాలలో సోమవారం జరిగిన కుమ్మరి సంఘం సమావేశంలో చిట్యాల పట్టణ అధ్యక్షుడిగా అర్రూరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా అర్రూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా నిడుదొడ్డి శ్రీరాములు, కోశాధికారిగా కంభంపాటి మల్లేష్, ప్రచార కార్యదర్శిగా రాదారపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా కొలిమిచలిమి జంగయ్య, బొడ్డుపల్లి నర్సింహ, సహాయ కార్యదర్శిగా మిడిదొడ్డి అంజనేయులు, మాసంపల్లి బిక్షం, బొడ్డుపల్లి చంద్రశేఖర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మారి చంద్రం, మండల అధ్యక్షుడు, పాకల రవి మాట్లాడుతూ కుమ్మరి వృత్తికి ప్రాధాన్యం తగ్గినందున చిన్న పరిశ్రమలపై ప్రభుత్వం కుమ్మరి యువతకు శిక్షణ ఇచ్చి పరిశ్రమల ఏర్పాటుకై రుణ సౌకర్యం కల్పించాలని కోరారు.

'చైనా వస్తువులను కొనవద్దు'

చిట్యాల: మన దేశాన్ని ఆర్థికంగా నష్ట పరుస్తున్న చైనా వస్తువులను కొనవద్దని హిందూ ధర్మ జాగరణ సమితి మండల ప్రముఖ్ సిగ స్వామి కోరారు. సోమవారం చిట్యాలలో ఇంటింటికి చైనా వస్తువుల వల్ల ఎలా నష్టం జరుగుతుందో వివరించారు. మన దేశంలో అందిన వస్తువుల వల్ల వచ్చిన లాభంతో మన దేశం పైకే చైనా దాడికి సిద్ధ పడుతుందని తెలిపారు. అంతేకాకుండ పరోక్షంగా పాకిస్తాన్‌కు కూడ సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోజాగరణ సమితి నాయకులు శికిలం మెట్ల అశోక్, గుంటోజు శంకర చారి, సిలువేరు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాలలోప్రచారం నిర్వహిస్తున్న హిందూ జాగరణ సమితి సభ్యులు

●ఓపెన్ ఇంటర్ దరఖాస్తుకు 31వరకు గడువు

నకిరేకల్: విద్యాసంవత్సరం 2017-18కి ఓపెన్ ఇంటర్, 10వ తరగతిలో ప్రవేశాల కోసం అపరాధ రుసుం లేకుండా ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఐ కో ఆర్డినేటర్ మందడి సుమిత్ర కోరారు. 10వ తరగతిలో ప్రవేశం కోసం 7396239393, ఇంటర్‌లో ప్రవేశం కోసం 9908455323 నంబర్లను సంప్రదించాలని కోరారు.

●'సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి'

శాలిగౌరారం: మండలంలోని రామంజాపురం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగం చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన వెల్పుల వెంకన్న, ఎస్.అమరేందర్‌రెడ్డి, సత్తిరెడ్డిలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 31వ తేదీలోగా విచారణ జరిపి చర్య తీసుకోకపోయితే శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జెటంగి శంకర్, ఎ.లింగయ్య, డి.సత్తయ్య, శ్రీశైలం, నర్సయ్యలు పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో అధ్వానంగా లింక్ రోడ్లు


అధ్వానంగా ఉన్న చిన్నకాపర్తి-పిట్టంపల్లి దారి

చిట్యాల: మండలంలో పలు గ్రామాల్లో లింకురోడ్లు అధ్వానంగా మారాయి. మండలంలోని చిన్నకాపర్తి, పిట్టంపల్లి గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల దూరం రోడ్డుపై గుంతలు ఏర్పడి, కంకర తేలింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బీటీ రోడ్డుగా మార్చాలి



చిన్నకాపర్తి-పిట్టంపల్లి రోడ్డులో కంకర తేలింది. గుంతలు ఉన్నాయి. ఈ రోడ్డుపై ప్రయాణించలేకపోతున్నాం. వెంటనే దీనిని బీటీ రోడ్డుగా మార్చాలి. మా కష్టాలు తొలగించాలి.
●అంతటి సత్తయ్య గౌడ్, పిట్టంపల్లి

యూనిఫామ్స్ పంపిణీ

కట్టంగూరు: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎంపీపీ కొండా లింగస్వామి అన్నారు. మండలంలోని దుగినవెల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆయన విద్యార్థులకు యూనిఫామ్స్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్రం శంకర్, ఎంపీటీసీ జడిగెల రచన అంజయ్య, పాఠశాల హెచ్ఎం బాస్కర్, ఊట్కూరి ఏడుకొండలు, గద్దపాటి దానయ్యలు పాల్గొన్నారు.

●వృద్ధ విశ్వ బ్రాహ్మణులకు ఫించన్ ఇవ్వాలి

కట్టంగూరు: విశ్వ బ్రాహ్మణులు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నందున 50 ఏళ్లు దాటిన వారికి ప్రభుత్వం నెలకు రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు విశ్వనాథుల జానయ్య చారి కోరారు. సోమవారం కట్టంగూరులో జరిగిన విశ్వబ్రాహ్మణుల మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఆ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చొక్కళ్ల వేణుగోపాలాచారి, కంజోజుయాదగిరి, జి. నర్సింహాచారి, రామకృష్ణచారి, నర్సింహా చారి, పరిపూర్ణాచారి పాల్గొన్నారు.

●ప్రతిపక్షాల రాద్ధాంతం తగదు: టీఆర్ఎస్

నకిరేకల్: నిధులు కేటాయింపులో వివక్ష చూపుతున్నారని ప్రతిపక్షాలకు చెందిన ముగ్గురు వార్డు సభ్యులు ధర్నా చేయడం సరికాదని నకిరేకల్ ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెజారిటీ సభ్యుల తీర్మానం మేరకే 14వ ఫైనాన్స్, బీఆర్‌జీఎఫ్ నిధులను కొందరికి కేటాయించామని, మిగిలిన ముగ్గురు వార్డు సభ్యులకు వచ్చే సమావేశం నాటికి నిధులు కేటాయించాలని కూడా సమావేశంలో తీర్మానించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వెంకన్న, సైదారెడ్డి, వార్డు సభ్యులు కొండ వెంకన్న, యాతాకుల వెంకన్న, జి.రేణుక, వి.సీతారాములు, చంద్రారెడ్డి జయమ్మ, కొరివి వెంకన్న, నాయకులు చెవుగోని సైదులు, శంకర్, మోయిజ్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో:దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోరుకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - నేను రాజు నేనే మంత్రి
-వెంకటేశ్వర - జయ జానకి నాయక

చిట్యాల

సుజన - ఫిదా

ఘనంగా ఎంపీపీ రేగట్టె జన్మదిన వేడుకలు

నార్కట్‌పల్లి: ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం నార్కట్‌పల్లిలో టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల అభివృద్ధికి రేగట్టె కృషి చేస్తున్నాడని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, మహేశ్వరం కృష్ణ, ప్రజాపురం రామకృష్ణ, యేళ్ల వెంకన్న, రాపర్తి మధు, దుబ్బాక శ్రీధర్, షరీఫ్, బాణాల భాస్కర్‌రెడ్డి, దొండ రమేష్, రాధారపు విజయలక్ష్మి, బైరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, టీజీ లింగం, గడ్డం పశుపతి, చెర్కుపల్లి రామలింగం, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలోని ఎంపీపీ నివాసంలో మల్లికార్జున్‌రెడ్డి-శోభ దంపతులను టీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాలు గజమాలతో సత్కరించారు. అంతకుముందు ఎంపీపీ రేగట్టె దంపతులు చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎంపీపీ దంపతులను గజమాలతో సత్కరిస్తున్న యువజన,విద్యార్థి విభాగం కార్యకర్తలు

వృద్ధాశ్రమంలో అన్నదానం.

ఎంపీపీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదరణ వృద్ధాశ్రమంలో రాపర్తి మధు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చాలు గౌడ్ పాల్గొన్నారు.

●సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందంజ

కేతేపల్లి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిపల్లి కుశలవరెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం సంఘం సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీలు పూల రవీందర్, కాటేపల్లి జనార్దన్‌రెడ్డిల సహకారంతో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించామన్నారు. కార్యక్రమాల్లో సంఘం నాయకులు ఎం.నిరంజన్‌రెడ్డి, కె.వెంకటరెడ్డి, ఎస్.పాండురంగం, టి.శ్రీనివాస్, ఎ.ఆంజనేయులు, జి.సీనయ్య, వి.కృష్ణలు పాల్గొన్నారు.

●విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

నార్కట్‌పల్లి: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 1వ వార్డు సభ్యుడు యేళ్ల వెంకన్న తన సొంత ఖర్చుతో బహూకరించిన టై, బెల్టులను సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, ఆర్.విజయలక్ష్మి, పి. ముత్తయ్య, బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, గడ్డం పశుపతి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : గణేష్ నవరాత్రి వేడుకలను ఉత్సవకమిటీలు శాంతియుతంగా జరుపుకోవాలని పట్టణ సీఐలు సాయిఈశ్వర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డిలు భక్తులకు సూచించారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం శాంతిసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ ఉత్సవ కమిటీలకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఉత్సవ కమిటీలు మండలపాలను విశాలమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసి వాహనాలకుపార్కింగ్ స్థలాన్ని కేటాయించాలన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసే భక్తులు పోలీసులకు వివరాలు సమర్పించి రిజిస్ట్రేషన్ నెంబర్లు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఐ ప్రసాదరావు, మునిసిపల్ ఎస్ఐ వెంకటరమణ, ట్రాన్స్‌కో ఏఈ వెంకట్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, ముస్లిం మతపెద్ద ఒలిముల్లా, క్రైస్తవమతపెద్ద సామ్యేల్, పట్టణ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వేములపల్లి: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయా గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మస్తాన్ అలీ, జాఫర్, సిబ్బంది, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

హాలియా: వినాయక ఉత్సవ నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సీఐ పార్థసారథి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం శాంతి సంఘ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో రిజిస్టేషన్ చేయించుకోవాలన్నారు. మండపాలకు ఏర్పాటు చేసే కరెంటుకు కూడా అనుమతి తీసుకోవాలన్నారు. ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. మైక్‌సెట్ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిభందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు సతీష్, అరీఫ్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్ఈవో తరి రాము, శాంతి సంఘం సభ్యులు చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, మజార్, అన్వర్, లల్లు, పొట్టుముత్తు లక్ష్మయ్య, పొదిలి కృష్ణ, బండి రమేష్, బాలు, నరేష్ , సిబ్బంది వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో మాట్లాడుతున్న సీఐ సాయిఈశ్వర్ గౌడ్



హాలియాలో మాట్లాడుతున్న సీఐ పార్థసారథి

దామరచర్ల : ప్రశాంత వాతావరణంలో ప్రజలు వినాయకచవితి వేడుకలు జరుపుకోవాలని సీఐ రవీందర్ అన్నారు. సోమవారం వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో వివిధ పార్టీల నాయకులతో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకల్లో ఎలాంటి గొడవలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామన్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు మొదలుకొని నిమర్జనం అయ్యేంత వరకు ఆయా మండపాల్లో నిర్వహించే కార్యక్రమాలు పోలీసులకు తెలపాలన్నారు. శాంతిభద్రతలకు పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ముగ్గురు బైండోవర్

గతంలో అనుమతులు లేకుండా డీజే కార్యక్రమాలను నిర్వహించిన మండలానికి చెందిన ముగ్గురు డీజే నిర్వహాకులను స్థానిక పోలీసులు డిప్యూటీ తహసీల్దార్ పాండునాయక్ ఎదుట ముందస్తు జాగ్రత్త నిమిత్తం బైండోవరూ చేశారు.



దామరచర్లలో మాట్లాడుతున్న సీఐ రవీందర్



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎస్ఐ కుర్మయ్య

పూజా సామాగ్రిని తక్కువ ధరలకు విక్రయించాలి

మిర్యాలగూడ టౌన్ : అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించుకుంటారన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తులపై భారం పడకుండా వ్యాపార, వాణిజ్య వర్గాలు పండుగ నిర్వాహణకు సంబంధించిన సామాగ్రిని తక్కువ ధరలకే విక్రయించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ అనంతరం హిందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపాలకు అందించే విద్యుత్ చార్జీలను నామమాత్రంగా వసూలు చేయాలని కోరుతూ విద్యుత్ డీఈకి వినితి పత్రం అందించారు. పెంచిన విద్యుత్ సర్ చార్జిలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ కరుణాకర్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, నక్క రవిబాబు, ఉమాశంకర్, కార్తిక్‌రెడ్డి, శివశంకర్, సతీష్, శ్రీకాంత్, అజయ్, ఉదయ్, ప్రవీణ్, రాకేష్, శివ, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ డీఈకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వరణుడి కరుణ కోసం యాగం

శివాలయానికి పోటెత్తిన భక్తులు



సప్తనదీజలాలను సమర్పిస్తున్న దేవాలయ చైర్మన్

మిర్యాలగూడ అర్బన్ : వర్షాలు సమృద్ధిగా కురవాలని పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని బ్రమరాంబదేవి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం వరుణయాగాన్ని (సహస్రఘటాభిషేకం) ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు రోజంతా కొనసాగాయి. సప్తనదుల నుంచి సేకరించిన నదీజలాల కలశాలను శివాలయ కమిటీ చైర్మన్ బండారు కుశలయ్య దంపతులు దేవాలయానికి తీసుకు వచ్చారు. కలశాలకు వేదపండితులు శాస్త్రోక్తంగా హోమయాగం నిర్వహించిన అనంతరం నదిజాలల కలశాలతో శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరిపిన విరాఠపర్వం, రుద్ర హోమం, రుద్రాభిషేకం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టి నవగ్రహాలకు భక్తిశ్రద్ధలతో కలశపూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంలో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పూజా కార్యక్రమాల్లో బండారు వెంకన్న దంపతులు, కర్నాటి కృష్ణయ్య, చినరమేష్ దంపతులు పాల్గొనగా కార్యక్రమానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, వీరప్రకాష్, గంధం శ్రీనివాస్, లీలారాణి, లక్ష్మి, పబ్బతి శ్రీనివాస్ పాల్గొన్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం



యాగం నిర్వహిస్తున్న దృశ్యం

రెవెన్యూ రికార్డుల పరిశీలన

హాలియా: అనుముల మండలంలోని అన్ని గ్రామా ల్లో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టినట్లు తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. సోమవారం అనుము ల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో భూరికార్డుల పరిశీలన నిమిత్తం రైతుల ఇళ్లకు వెళ్లి వారి పాస్‌పుస్తకాలను, క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రైతులు తమ పాస్‌పుస్తకాల వివరాలను రెవె న్యూ అధికారులకు అందించాలన్నారు. భూమికి ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరిస్తామన్నారు. ఆయన వెంట వీఆర్‌వో మల్లీఖార్జున్‌రావు, లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

పెద్దవూర: భూమల రికార్ధుల నవీణీకరణలో భాగంగా మండలంలోని సంగారం, పెద్దవూర గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది సోమవారం ఇంటింటికి సమగ్రసర్వేనిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి భూ వివరాలు సేకరించారు. అనంతరం రైతులకు ఫాం 9ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి శంకర్, వీఆర్‌ఏ కె.రమేష్, కాంతయ్య తదితరులున్నారు.

మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థుల ఆందోళన



ఇంటి నుంచి తెచ్చుకున్న బాక్సులతో విద్యార్థులు

త్రిపురారం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మూడు రోజులుగా మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంపై సోమవారం త్రిపురారం యూత్‌సభ్యులు విద్యార్థులతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు యూత్ సభ్యులు ప్రిన్సిపాల్‌ను వివరణ అడగగా మూడు రోజులగా పౌర సరఫరాల నుంచి బియ్యం సరఫరా లేదని ప్రధానోపాధ్యాయుడు తెలిపారన్నారు. ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట ఎంపీటీసీ సాంబయ్య తదితరులున్నారు.

సీపీఎస్‌ను అంతంచేయడమే పీఆర్‌టీయూ లక్ష్యం

మండల పీఆర్‌టీయూ అధ్యక్షకార్యదర్శులు

పెద్దవూర: సీపీఎస్ విధానాన్ని అంతం చేయడమే పీఆర్‌టీయూ లక్ష్యంగా పనిచేస్తోందని మండల పీఆర్‌టీయూ అధ్యక్షకార్యదర్శులు ఇరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పల్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు నామిరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాక్షుడు వాసు, మహిళా కార్యదర్శి లక్ష్మీప్రభ, లక్ష్మీ, దండావీరారెడ్డి, శంకర్ వర్ధన్, జాఫర్, ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

బీసీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్‌ను సందర్శించిన మాట్లాడారు. హాస్టల్‌లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు లేవని విమర్శించారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకుండా వారికి నెలసరిగా ఇచ్చే కాస్మోటిక్ బిల్లును, నోట్ పుస్తకాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆయన వెంట రమావత్ శ్రీకాంత్, సుమన్, బ్రహ్మారెడ్డి, గోపాలాచారి, వెంకన్న, శివ, కోటేష్, రామకృష్ణ, గణేష్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 నల్లగొండ
మంగళవారం 22 ఆగస్టు 2017

నిండుకుండలా మూసీ జలాశయం

కేతేపల్లి: జిల్లాలో రెండో పెద్ద సాగునీటి వనరైన మూసీ రిజర్వాయర్ నిండుకుండలా కనువిందు చేస్తోంది. 645 అడుగుల పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యమున్న ఈ ప్రాజెక్టు ఏటా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వచ్చే తుపానులతో నిండేది. కాగా, గతానికి భిన్నంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో ఎగువ ప్రాంతాలు, హైదరాబాద్ నగరంలో కురిసిన వర్షాలకు వరద నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరింది. దీంతో మూసీ నీటిమట్టం ఒక్కో అడుగు పెరుగుతూ ప్రస్తుతం 638.50 అడుగులకు చేరింది. ఇదిలా ఉంటే ప్రాజెక్టులోకి ఖరీఫ్‌లోనే నీరు చేరడంతో ఆయకట్టు గ్రామాల్లో భూగర్భ జలమట్టం పెరిగింది. దీంతో వ్యవసాయ బావులు, బోర్లలో నీరు పుష్కలంగా లభిస్తోంది. ఫలితంగా రైతులు ఖరీఫ్ వరి సాగు చేస్తున్నారు. కాల్వకు నీటిని విడుదల చేయకున్నా ఆయకట్టు భూములు పచ్చని పంటలతో కళకళలాడుతున్నాయి.



చెర్వుగట్టుకు పోటెత్తిన భక్తులు



స్వామివారి వాహన సేవలో పాల్గొన్న భక్తులు

- నూతన కల్యాణ మండపంలో లక్ష పుష్పార్చన

నార్కట్‌పల్లి: ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం సోమవారం భక్తులతో పోటెత్తింది. శ్రావణ మాసం చివరి రోజు, అమావాస్య, సూర్యగ్రహణం, పైగా శివుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం కావడంతో చెర్వుగట్టు క్షేత్రానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డుకు ఇరు వైపులా వాహనాలు భారీగా నిలిచి పోయాయి. గుట్టపై ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో ఈ మారు లక్ష పుష్పార్చన నిర్వహించారు. నంది వాహనంపై పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ఆసీనులు చేసి అర్చకుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణం నిర్వహించారు. వేలాది మంది భక్తులు వీక్షిస్తుండగా ఉత్సవం ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. అనంతరం స్వామి వారికి పుష్కరిణి వద్ద అర్చకులు పంచ హారతులు నివేదించారు. స్వామి వారి వాహన సేవలో పాల్గొనేందుకు భక్తులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో దేవస్థాన ఈవో సైకం అంజనా రెడ్డి, ఆలయ సూపర్‌వైజర్ తిరుపతిరెడ్డి, సిబ్బంది రామారావు, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మారయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఇక్కట్లు

అమావాస్యను పురస్కరించుకుని చెర్వుగట్టుకు వచ్చిన భక్తులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. క్యూలైన్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉండటం, క్రమబద్ధీకరించే సిబ్బంది, పోలీసులు భక్తుల సంఖ్యకు అనుగుణంగా లేకపోవడం తీవ్ర అసౌకర్యాలకు గురయ్యారు. తాగేందుకు నీళ్ల సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. అయితే ఊహించని సంఖ్యలో భక్తులు రావడం వల్లే ఇక్కట్లు ఎదురైనట్లు సిబ్బంది తెలిపారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి నృసింహ క్షేత్రంలో హరిహరులకు విశేష పూజలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. బాలాలయంలో ప్రతిష్ఠా అలంకారమూర్తులకు శ్రీవైష్ణవ ఆచార పరంగా, శివాలయంలో రామలింగేశ్వరుడికి స్మార్త పద్ధతిలో నిత్య పూజలు నిర్వహించారు. సుప్రభాతంతో స్వయంభువులను మేల్కొల్పిన పూజారులు బాలాలయంలో కవచమూర్తులను కొలిచారు. ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. హోమం, నిత్య కల్యాణోత్సవాలను ఆగమ శాస్త్ర పద్ధతిలో చేపట్టారు. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి ఆస్థాన పరంగా ఆరాధనలు చేసి ఉప ఆలయంలోని చరమూర్తులను అభిషేకించి బిల్వపత్రాలతో అర్చనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అష్టోత్తర పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

ఆదాయం రూ. 9.91 లక్షలు

స్వామికి సోమవారం భక్తుల నుంచి రూ.9,91,093 ఆదాయం సమకూరింది. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.38,754, ప్రత్యేక దర్శనాల ద్వారా 1,88,050, వ్రతపూజల ద్వారా 61,500, కల్యాణకట్ట ద్వారా 40,000, గదుల విచారణశాఖ ద్వారా 60,450, ప్రసాదాల విక్రయం ద్వారా 4,28,210, శాశ్వత పూజల ద్వారా రూ. 23,348 వచ్చినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.



- ముడి సరుకులపై జీఎస్టీ ప్రభావం
- భారీగా పెరిగిన విగ్రహాల ధరలు
- మందగించిన అమ్మకాలు... ఆందోళనలో తయారీదారులు

వినాయకుడికీ... తప్పని పన్నుపోటు



బీబీనగర్‌లో విక్రయాలకు సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

బీబీనగర్ : ఆది దేవుడు వినాయకుడిపై కూడా జీఎస్టీ ప్రభావం పడింది. వస్తుసేవల పన్ను పుణ్యమా అని విగ్రహాల తయారీకి ఉపయోగించే ధరలు అమాంతంగా పెరిగాయి. దీంతో గణనాథుడి ప్రతిమల ధరలు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో పెద్ద విగ్రహాల ధరలు రూ.10 నుంచి 12 వేల వరకు ఉండగా ఇప్పుడు అవి రూ. 15 నుంచి 20వేల వరకు చేరడంతో కొనుగోలుకు ఎవరు ముందుకురావడం లేదు. దీంతో తయారీదారులు లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టిన వారు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవంగా వినాయక చవితికి మూడు నెలల ముందే వినాయక, దేవి విగ్రహాల తయారీని వీరు ప్రారంభించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి అనేక కుటుంబాలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్, భువనగిరి, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, బొమ్మలరామారం, ఆలేరు, చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల, వలిగొండ తదితర ప్రాంతాలకు తరలివచ్చి రహదారుల పక్కన గుడారాలు ఏర్పాటు చేసుకుని గణనాథుడి విగ్రహాలను తయారు చేస్తుంటారు. ఏటేటా ఈ సీజన్‌లోనే ఎంతో కొంత ఆర్జిస్తూ జీవనం సాగిస్తుంటారు. అయితే ఈ ఏడాది జీఎస్టీ ప్రభావంతో ఒక్కసారిగా ముడి సరుకుల ధరలు పెరిగిపోవడంతో ఏళ్ల తరబడి ఇదే వృత్తిని నమ్ముకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ప్రభావం కూడా వారిపై పడుతోంది. గతంలో పీవోపీ బస్తా ధర రూ.200 ఉంటే ఈ ఏడాది బస్తా ధర రూ.250 నుంచి 300కు చేరింది. దీంతో పీవోపీ బస్తాలు కొనే పరిస్థితి కనిపించడం లేదు. పెరిగిన ధరలను బట్టి ఒక్కసారిగా పెట్టుబడులు పెట్టలేకపోతున్నామని, 50శాతం మేర బొమ్మల తయారీ తగ్గించామని కళాకారులు అంటున్నారు. అయితే ప్రస్తుత డిమాండ్ కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని వారు చెబుతున్నారు. గిట్టుబాటు ధర వస్తుందో రాదోనన్న ఆందోళనతో తయారు చేసిన ప్రతిమలను ఏం చేయాలో అర్థం కావడం లేదని విగ్రహ తయారీదారులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వమే తమల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



విగ్రహాలకు రంగులు అద్దుతున్న కళాకారులు

జీఎస్టీతో ధరలు పెరిగాయి



ఎన్నో ఏళ్లుగా వినాయక, దేవి విగ్రహాలు తయారు చేసుకుంటూ జీవిస్తున్నాం. గతంతో పోల్చితే గిట్టుబాటు వచ్చేటట్లు కనిపించడం లేదు. జీఎస్టీ ప్రభావంతో ముడిసరుకుల ధరలు భారీగా పెరిగాయి. కొనుగోలుదారులు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఏం చేయాలో తోచడం లేదు.

అంజా, రాజస్థాన్

అప్పుతెచ్చి వ్యాపారం చేస్తున్నాం



వినాయక విగ్రహాల తయారీ అనేది సీజన్‌తో కూడిన వ్యాపారం అయితే జీఎస్టీ పుణ్యమా అని ముడిసరుకుల కోసం వడ్డీకి అప్పులు చేసి పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. నెలల తరబడి కష్టపడిన ఫలితం ఉండటం లేదు. మాలాంటి కళాకారులకు ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు ఇచ్చి ఆదుకోవాలి.

పుష్ప, తయారీదారు